ప్రజాశక్తి

మంగళవారం 1 ఆగష్టు 2023 12 పేజీలు

ప్రకాశం బాపట్ల

బహిరంగ సభలో మాట్లాడుతున్న లోకేష్

వేణుగోపాల్ కాదు కలెక్షన్ గోపాల్

- దర్శిని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చాడు..
- ముండ్లమూరు బహిరంగ సభలో నారా లోకేష్..

6లో

మాట్లాడుతున్న శాసనమండలి సభ్యులు కెఎస్.లక్ష్మణరావు

ఎన్నికల స్టంట్‌లో భాగమే యుసిసి

సెమినార్‌లో శాసనమండలి సభ్యులు కెఎస్.లక్ష్మణరావు

6లో

43వ ప్రజాశక్తి వార్షికోత్సవ శుభాకాంక్షలతో..

క్రమ శిక్షణ, విలువలతో కూడిన విద్య, ఉన్నత లక్ష్య సాధనకు పేరుగాంచిన

వికాస్ ఉన్నత పాఠశాల

నర్సరీ నుంచి పదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం

చింతపల్లివారి వీధి, యర్రగొండపాలెం

సెల్ నెంబర్ : 9652797489, 7731022386

అభ్యుదయ వాదుల - అభిసారిక..
ప్రగతికాముకుల - ప్రగతి గీతిక..
కార్మిక కర్షకుల - ఉద్యమ దీపిక..
"ప్రజాశక్తి దినపత్రిక "
43 వ వార్షికోత్సవం సందర్భంగా
శుభాకాంక్షలతో....

చింతపల్లి కోటిరెడ్డి, MA,B.Ed
కరస్పాండెంట్ & డైరెక్టర్

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సమాజ శ్రేయస్సు కోసం... సమకాలీన సమస్యల పరిష్కారం కోసం... అక్షర సమరం సాగిస్తున్న..
ప్రజల పత్రిక ప్రజాశక్తి దినపత్రిక .. ప్రగతి ప్రధాన సాగాలి.. ప్రజలకు బాసట కావాలి..
పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టు సోదరులకు. మరియు ప్రజాశక్తి దినపత్రిక కు.
43 వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో.....

సబ్ రిజిస్టార్ కార్యాలయం - మార్కాపురం

వార్షికోత్సవ శుభాకాంక్షలు

లక్ష్మీ గణపతి మోటార్స్

Hero ఆథరైజ్డ్ డీలర్

డోర్ నెం : 7-136, ఎన్.హెచ్ -5, గుంటూర్‌రోడ్, మార్టూరు
e-mail :lakshmiganapathimotors@gmail.com

ప్రగతి కాముకుల - ప్రగతి గీతిక ..
అభివృద్ధి సాధకుల - అభిసారిక..ఉద్యోగ వర్గాల - ఉద్యమ దీపిక ..
ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవం
సందర్భంగా పాత్రికేయ మిత్రులకు పాఠకులకు
మిత్రులకు శ్రేయోభిలాషులకు.. శుభాకాంక్షలు...

కళ్ళేపల్లి శ్రీనివాసరాజు
మేనేజింగ్ పార్టనర్
సెల్ : 9440782381



ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అభ్యుదయ వాదుల - అభిసారిక..
ప్రగతికాముకుల - ప్రగతి గీతిక..
కార్మిక కర్షకుల - ఉద్యమ దీపిక..
"ప్రజాశక్తి దినపత్రిక "
43 వ వార్షికోత్సవం సందర్భంగా
శుభాకాంక్షలతో....

పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి
వైఎస్ఆర్‌సిపి నాయకులు, గిద్దలూరు

చెరువు కట్ట పదిలమేనా...?

మాట్లాడుతున్న పమిడి వెంకటరావు

కారుమంచి మేజర్ కాల్వ కట్టను పునర్నిర్మించాలి

కలెక్టరేట్ వద్ద రైతు సంఘం ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గ్రానైట్ క్వారీలోకి జారిపోయిన కారుమంచి మేజర్ కాలువకట్టను పునర్నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు డిమాండ్ చేశారు. చీమకుర్తి మండలంలో కారుమంచి మేజర్ కాలువ కట్ట గ్రానైట్ క్వారీలోకి జారిపోయి కిందకు నీరు రాకపోవటం లేదని, కాలువ కట్టను ఏర్పాటు చేయాలని కోరుతూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. ధర్నా కార్యక్రమానికి రైతు సంఘం చీమకుర్తి మండల కార్యదర్శి క్రిష్టిపాటి చిన్నపురెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పమిడి వెంకటరావు మాట్లాడుతూ 2021 నవంబర్‌లో కారుమంచి కాలువ కట్ట పక్కనే ఉన్న మధుకాన్ గ్రానైట్ క్వారీలోకి పూర్తి జారిపోయిందని, కాలువ కింద ఉన్న 25 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు ఆగిపోయిందన్నారు. తాత్కాలికంగా కాలువ ఏర్పాటు చేసినా నీరు రావటం లేదన్నారు. 130 క్యూసెక్కులకు గాను, 30 క్యూసెక్కులు మాత్రమే వస్తున్నాయని, ఇది ఏమాత్రం సరిపోదన్నారు. రైతులు ఎంతో కీలకమైన ఈ సమస్యను కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవటం క్షమించరానిదన్నారు. స్థాని ప్రజాప్రతినిధులు 2 సంవత్సరాలు అయినా కారుమంచి మేజర్‌పై ఆలోచించకపోవటం రైతులకు వారికి ఉన్న చిన్న చూపును తెలుపుతుందన్నారు. గ్రానైట్ వారు కాలువ కట్టను అడ్డగోలుగా తవ్వుతున్నా, కట్టపై భారీ వాహనాలు నడుతుపున్నా ఎన్ఎస్‌పి అధికారులు పట్టించుకోకపోవటంతో కాలువను నాశనం అయిందన్నారు. వెంటనే పనులు ప్రారంభించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్‌ను కలసి అర్జీ ఇచ్చారు. ప్రతినిధి బృందంతో చర్చించిన కలెక్టర్ ఎన్ఎస్‌పి ఎస్ఇ లక్ష్మారెడ్డిని పురమాయించారు. ఇప్పటికే అంచనాలు వేశామని, నిధులు రాలేదని, మరలా ప్రభుత్వానికి సమస్య తీవ్రతను తెలుపుతామన్నారు. కార్యక్రమంలో రైతు నాయకులు బెజవాడ శ్రీనివాసరావు, కొల్లూరి వెంకటేశ్వర్లు, అబ్బూరి వెంకటేశ్వర్లు, నల్లూరి కృష్ణయ్య, కొల్లూరి అక్కయ్య, మాదాల నారాయణ, పి.శేషయ్య, మల్యాద్రి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె మాబు, వి.బాలకోటయ్య, సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు, పల్లామల్లి ఆంజనేయులు, కాలం సుబ్బారావు పాల్గొన్నారు.

కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఆరోగ్య మిత్ర

ఆరోగ్య మిత్రకు ఉత్తమ సేవా అవార్డు

ప్రజాశక్తి-పొదిలి

ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు ఉత్తమ సేవలు అందించిన పొదిలికి చెందిన ఆరోగ్యమిత్ర షేక్ షనుమాజ్ ఉత్తమ సేవా అవార్డును ఎంపికయ్యారు. ప్రకాశం భవనంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ దినేష్‌కుమార్ చేతులమీదుగా ఉత్తమ సేవా పత్రాన్ని షనుమాజ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు అభినందనలు తెలిపారు.

- సమ్మర్ స్టోరేజీ ట్యాంకు కట్టను తవ్వి భారీ మొక్కలు నాటుతున్న 'ఒడా'
- కట్ట మనుగడపై నీలినీడలు

ప్రజాశక్తి - ఒంగోలు సంబర్బన్

ఒంగోలు సమ్మర్ స్టోరేజీ ట్యాంకు -1 కట్ట పదిలమేనా..! ఆ కట్టకు భవిష్యత్తులో ముప్పు పొంచి ఉందా..? అంటే అవుననే అంటున్నారు నగరపాలక సంస్థ సిబ్బంది. చెరువు కట్టకు వచ్చిన ఆపద ఏంటంటే..! నగరంలోని ఒకటో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు వద్ద ప్రజలకు అవసరమైన పలు వసతులను సమకూర్చాలని ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ (ఒడా) నిర్ణయించింది. అనుకున్నదే తడవుగా నగరపాలక సంస్థ అధికారులను, పాలకవర్గాన్ని సంప్రదించింది. ట్యాంకు వద్ద సోలార్ లైటింగ్, అవెన్యూ ప్లాంటేషన్, వాకింగ్ ట్రాక్, యోగా ప్లాట్‌ఫాం, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను ముందుకు తీసుకొచ్చారు. అందుకు రూ.1.63 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలోనూ ఆమోదం తీసుకున్నారు. ఇటీవల పనులు కూడా ప్రారంభమయ్యాయి. యోగా ప్లాట్ ఫాం, ఓపెన్ జిమ్ చెరువు కట్ట కింద కడుతున్నారు. దీని వల్ల కట్టకు పెద్దగా ప్రమాదం ఏమి లేదు. అయితే అవెన్యూ ప్లాంటేషన్ పేరుతో చెరువు కట్ట మీద భారీ మొక్కలు నాటుతున్నారు. ఇందుకోసం కట్ట లోపల భాగంలో మిషనీరిని ఉపయోగించి గోతులు తీశారు. నిబంధనల ప్రకారం చెరువు కట్టలోపల ఎలాంటి గుంతలు తీయకూడదు. మొక్కలు కూడా నాట కూడదని నగరపాలక సంస్థ దిగువస్థాయి సిబ్బంది చెబుతున్నారు. కట్టకు నాలుగు వైపులా అవెన్యూ ప్లాంటేషన్ (ఒకే రకమైన ఎత్తైన భారీ మొక్కలు) చేయాలనేది ప్రతిపాదన. అందులో భాగంగా కట్టకు ఒకవైపున ఈపాటికే దాదాపు 50 మొక్కలు చెరువు లోపల భాగంలో నాటారు. మరో మూడు వైపులా సుమారు ఇంకో 150 మొక్కలు నాటాలనేది ప్రతిపాదన. ఇప్పుడు ఇది వివాదస్పదంగా మారింది. మొక్కలు నాటేందుకు చెరువు లోపల గుంతలు తీయడం, అందులో భారీ వృక్షాలు నాటడం కట్ట మనుగడను ప్రశ్నిస్తుంది. సమ్మర్ స్టోరేజీ ట్యాంకు -1ను కొన్ని దశాబ్ధాల కిందట తవ్వారు. కట్టను కట్టుదిట్టంగా కట్టారు. ఈ కట్టకు ముప్పు వాటిల్లే ఎలాంటి కట్టడాలు, కట్ట మనుగడను ప్రశ్నించే పనులు చేయరాదని నిబంధనలు చెబుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్తులో ఆమొక్కలు మరింత వృద్ధి చెంది, వాటి ఏర్లు కట్టను పెకిలిస్తే చెరువు మనుగడే ప్రమాదంలో పడే పరిస్థితి ఉంది. చెరువు కట్టను అభివృద్ధి చేసి, చెరువు దిగువ భాగాన గ్రీనరీ, పార్కును అభివృద్ధి చేయడం ఎవరికి అభ్యంతరం ఉండదు. చెరువు కట్టను ఇష్టారీతిన డ్రిల్లింగ్ చేసి భారీ మొక్కలు నాటాడం

సమ్మర్ స్టోరేజీ ట్యాంకు కట్ట లోపల నాటిన భారీ మొక్కలు

ప్రమాదకరమని నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం అధికారులు కూడా నర్మగర్భంగా చెబుతున్నారు. చెరువు కట్టను అభివృద్ధి చేస్తామని, అక్కడ ప్రజలకు అవసరమైన పలు వసతులు కల్పిస్తామని 'ఒడా' అధికారులు, పాలకవర్గం వారి సంస్థ నుంచి నిధులు కేటాయించి, ముందుకు రావడం మంచి పరిణామమే. ఓపెన్ జిమ్, యోగాప్లాట్‌ఫాం చెరువు కట్ట కింద కడుతున్నారు. మొక్కలు చెరువు దిగువ భాగాన కట్ట మనుగడకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేస్తే బాగుంటుందనే వాదనలు విపిస్తున్నాయి . ఒడా అధికారులు వారి ఇష్టానికి చెరువును తొలచి మొక్కలు నాటుతుంటే నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు చోద్యం చూస్తుండటం గమనార్హం. ఒడా చేపట్టిన పనుల వల్ల కట్ట మనుగడపై నీలి నీడలు అలుముకున్నాయని దిగువ స్థాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవెన్యూ ప్లాంటేషన్ అంటే సాధారణంగా రోడ్లు, కాల్వలు, హైవేలకు ఇరువైపులా వాటి సౌందర్యాన్ని పెంచడానికి చేస్తుంటారు. ఈ మొక్కల వల్ల సుందరీకరణ కనిపిస్తుంది. కానీ ఆక్సిజన్ కూడా పెద్దగా వెలువడదని నిపుణులు చెబుతున్నారు. ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ, నగరపాలక సంస్థ అధికారులు, పాలకవర్గం అత్యుత్సాహం ప్రదర్శించి ఏకంగా సమ్మర్ స్టోరేజీ ట్యాంకు కట్ట లోపల భాగంలో ప్లాంటేషన్ చేయడం పట్ల పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

'ఒడా' అధికారులకు లేఖ రాశాం

కె మాల్యాద్రి, కార్పొరేషన్ ఇంజినీర్

సమ్మర్ స్టోరేజీ ట్యాంకుపై భారీ మొక్కలు నాటితే కట్టకేమైనా ప్రమాదం ఉందా....? అనే అనుమానం మాకు కూడా ఉంది. ఈ విషయంపై స్పష్టత కోసం 'ఒడా' అధికారులకు లేఖ రాశాం. ఫారెస్ట్ అధికారులు, ఇతర శాఖల నిపుణులను సంప్రదించి వారి అభిప్రాయాలను మాకు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని కోరాం. వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్ నెం.519/2019

కంకర శ్రీనివాసరెడ్డి ....వాది

వర్సెస్

కందుల సందీప్‌రెడ్డి ......ప్రతివాదులు

ప్రతివాది అడ్రస్:-

కందుల సందీప్‌రెడ్డి తండ్రి వెంకటరెడ్డి @ చిన్నవెంకటరెడ్డి, పెట్రోలు బంకు దగ్గర, మెయిన్ రోడ్డు, కొమరోలు గ్రామం & పోస్టు & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున నీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావానందు నీకు ఏమైన ఆక్షేపణలుయున్న యెడల తేది:01-08-2023న ఉదయం 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది: పిడతల రాజశేఖరరెడ్డి
స్థలం : గిద్దలూరు వాది తరుపు అడ్వకేట్,
తేది:30-07-2023 గిద్దలూరు
సెల్ నెం.9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్ నెం.48/2022

ఉరియ వెంకటసుబ్బయ్య ..... వాది

వర్సెస్

మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు ......ప్రతివాదులు

ప్రతివాది అడ్రస్:-

మంచికంటి వెంకటరంగసుబ్బరాయుడు తండ్రి శ్రీనివాసరావు, వ్యాపారం, నక్క వారివీధి, బేస్తవారిపేట గ్రామం & పోస్టు & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున నీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావానందు నీకు ఏమైన ఆక్షేపణలుయున్న యెడల తేది:02-08-2023న ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది: పిడతల రాజశేఖరరెడ్డి
స్థలం : గిద్దలూరు వాది తరుపు అడ్వకేట్,
తేది:30-07-2023 గిద్దలూరు
సెల్ నెం.9948897433

పేపర్ ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐఎ 631/2022 ఇన్ ఓఎస్ 11/2014

నటవ శ్వేతా .. వాది/పిటిషనరు

వర్సెస్

ఎల్లా యోగయ్య మరియు ఒకరు ...... ప్రతివాదులు 1& 2

ఎల్లా యోగయ్య(డైడ్) మరియు అతని వారసులు ఎల్లా సరోజమ్మ మరియు ముగ్గురు ......ప్రతిపాదించిన ప్రతివాదులు/రెస్పాండెంట్లు 3 నుండి 6

ప్రతివాది చిరునామా:

3వ రెస్పాండెంట్ / ఎల్లా సరోజమ్మ భర్త ఎల్లా యోగయ్య, వయస్సు సుమారు 55సం॥లు, హిందూ, గృహిణి, నివాసి డోర్.నెం.7-10-14, 7వ వార్డు, ఎబిఎం పాలెం, గిద్దలూరు టౌన్, ప్రకాశం జిల్లా.

4వ రెస్పాండెంట్ / ఎల్లా రమణ తండ్రి ఎల్లా యోగయ్య, వయస్సు సుమారు 35సం॥లు, హిందూ, వ్యవసాయం, నివాసి డోర్.నెం.7-10-14, 7వ వార్డు, ఎబిఎం పాలెం, గిద్దలూరు టౌన్, ప్రకాశం జిల్లా.

5వ రెస్పాండెంట్ / ఎల్లా వినోద్ తండ్రి ఎల్లా యోగయ్య, వయస్సు సుమారు 32సం॥లు, హిందూ, వ్యవసాయం, నివాసి డోర్.నెం.7-10-14, 7వ వార్డు, ఎబిఎం పాలెం, గిద్దలూరు టౌన్, ప్రకాశం జిల్లా. 6వ రెస్పాండెంట్ / ఎల్లా వెంకటలక్ష్మి తండ్రి ఎల్లా యోగయ్య, వయస్సు సుమారు 30సం॥లు, హిందూ, గృహిణి, నివాసి డోర్.నెం.7-10-14, 7వ వార్డు, ఎబిఎం పాలెం, గిద్దలూరు టౌన్, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో వాది పిటిషన్ పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 1వ తేది ఆగస్టు నెల 2023 సం॥లో ఉన్నది. మీరు ఈ వాయిదా రోజు ఉదయం 10:30ని॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు శ్రీ షేక్.యాసిన్‌బాషా
తేది:31-07-2023 వాది తరుపు అడ్వకేట్
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.9346513649

పేపర్ ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐఎ 871/2022 ఐఎ 33/14 ఇన్ ఓఎస్ 11/2014

నటవ శ్వేతా .... వాది/పిటిషనరు

వర్సెస్

ఎల్లా యోగయ్య మరియు ఒకరు ...ప్రతివాదులు 1& 2

ఎల్లా యోగయ్య(డైడ్) మరియు అతని వారసులు ఎల్లా సరోజమ్మ మరియు ముగ్గురు ......ప్రతిపాదించిన ప్రతివాదులు/రెస్పాండెంట్లు 3 నుండి 6

ప్రతివాది చిరునామా:

3వ రెస్పాండెంట్ / ఎల్లా సరోజమ్మ భర్త ఎల్లా యోగయ్య, వయస్సు సుమారు 55సం॥లు, హిందూ, గృహిణి, నివాసి డోర్.నెం.7-10-14,7వ వార్డు, ఎబిఎం పాలెం, గిద్దలూరు టౌన్, ప్రకాశం జిల్లా.

4వ రెస్పాండెంట్ / ఎల్లా రమణ తండ్రి ఎల్లా యోగయ్య, వయస్సు సుమారు 35సం॥లు, హిందూ, వ్యవసాయం, నివాసి డోర్.నెం.7-10-14, 7వ వార్డు, ఎబిఎం పాలెం, గిద్దలూరు టౌన్, ప్రకాశం జిల్లా.

5వ రెస్పాండెంట్ / ఎల్లా వినోద్ తండ్రి ఎల్లా యోగయ్య, వయస్సు సుమారు 32సం॥లు, హిందూ, వ్యవసాయం, నివాసి డోర్.నెం.7-10-14, 7వ వార్డు, ఎబిఎం పాలెం, గిద్దలూరు టౌన్, ప్రకాశం జిల్లా.

6వ రెస్పాండెంట్ / ఎల్లా వెంకటలక్ష్మి తండ్రి ఎల్లా యోగయ్య, వయస్సు సుమారు 30సం॥లు, హిందూ, గృహిణి, నివాసి డోర్.నెం.7-10-14, 7వ వార్డు, ఎబిఎం పాలెం, గిద్దలూరు టౌన్, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో వాది పిటిషన్ పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 1వ తేది ఆగస్టు నెల 2023 సం॥లో ఉన్నది. మీరు ఈ వాయిదా రోజు ఉదయం 10:30ని॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు శ్రీ షేక్.యాసిన్‌బాషా
తేది:31-07-2023 వాది తరుపు అడ్వకేట్
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.9346513649

ఈజీ మనీ పేరిట టోకరా

- సైబర్ కేటుగాళ్ల ఘరానా మోసం
- ఆన్‌లైన్ యాప్‌ల పేరుతో పెట్టుబడుల స్వీకరణ
- ఖాతాదారుల సంఖ్య పెరగగానే బిచానా ఎత్తివేత
- రూ.లక్షల్లో కొల్లగొట్టినట్లు అంచనా
- మార్కాపురం పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి..
- లబోదిబోమంటున్న బాధితులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మార్కాపురంలో కొందరు ఆన్‌లైన్ యాప్ బారినపడ్డారు. లక్షల్లో డబ్బులు పోసి దారుణంగా మోసపోయారు. మార్కాపురం పట్టణ వ్యాప్తంగా 300 మంది వరకు బాధితులు ఉండగా, కొల్లగొట్టిన సొమ్ము లక్షల్లో ఉంటుందని అంచనా. పట్టణంలో తాజాగా ఈ ఆన్‌లైన్ మోసం తీవ్ర కలకలం రేపుతోంది.

అధిక మొత్తం ఆశ చూపి..

మోసపూరితమైన యాప్‌ల్లో ఒకటైన డోల్ అనే ఈ ఆన్‌లైన్ యాప్‌లో లక్షల్లో పెట్టుబడులు పెట్టి మోసపోయారు. యాప్‌లో చూపిన వస్తువులపై పెట్టుబడులు పెట్టి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని పెట్టుబడి పెట్టిన వారికి అందిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. రూ.600 నుంచి రూ.10 లక్షల వరకు ఎంతైనాసరే పెట్టుబడి పెట్టి, క్రమం తప్పకుండా ఆదాయం పొందవచ్చంటే అంతా నమ్మారు. తొలుత చిన్నమొత్తాలతో ప్రారంభించి ఖాతాల్లో డబ్బులు జమయ్యేసరికి పెట్టుబడుల్ని పెంచారు. ఒకర్ని చూసి మరొకరు, ఒకే ఇంటి నుంచి ఇద్దరు, స్నేహితులు, బంధువులు ఆ విధంగా వందల మంది చేరారు. డబుల్ ధమాకా సందర్భంగా ఎక్కువ ఖాతాలు తెరిస్తే, ఎక్కువ ఆదాయం వస్తుందని, ముందుగా చెల్లించిన డబ్బులు సైతం పది రోజుల్లో తిరిగి ఇస్తామని చెప్పేసరికి తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చన్న అత్యాశతో ఒక్కొక్కరు లక్షల్లో ఆన్‌లైన్‌లోనే పెట్టుబడులు కుమ్మరించారు. ఊహించని ఆదాయాన్ని అందుకోబోతున్నామని కలలు కంటున్న సమయంలోనే ఈ నెల 15 నుంచి యాప్ పని చేయడం మానేసింది. సాంకేతిక లోపమని రెండు నుంచి మూడు రోజులు సర్దుకున్నా, ఆ తర్వాత అప్లికేషన్ తెరచుకోకపోవడంతో మోస పోయామని గ్రహించి మిన్నకుండిపోయారు. డోల్‌తో మోసపోయిన వాళ్లలో, విద్యావంతులు, వ్యాపారస్తులు, రోజువారీ వేతనంతో బతికేవాళ్లు, సాధారణ, మధ్య తరగతికి చెందినవారు ఎందరో ఉన్నారు. ఈ డోల్ యాప్‌లో చూపిన విధంగా డోల్ రెడ్ పొటాటో అనే వస్తువుపై రూ.2,500 డిపాజిట్ చేసిన వారికి 10 రోజుల పాటు రోజుకు రూ.2,500 చొప్పున రూ.25,000 ఇస్తామని నిర్వహకులు నమ్మబలికారు. ముందుగా రూ.10 వేలు డిపాజిట్ చేస్తే రోజుకు రూ.1,700 చొప్పున 30 రోజులకు రూ.51,000 ఇస్తామని ఆశ పెట్టారు. రూ.95 వేలు కడితే రోజుకు రూ.12 వేలు చొప్పున 30 రోజులపాటు రూ.3,60,000 ఆన్‌లైన్ ద్వారా అకౌంట్‌లో జమ చేస్తామని నమ్మబలికారు. చాలామంది డబ్బులు వస్తాయని ఆశపడి రూ.వేలల్లో నుంచి లక్షల వరకు డిపాజిట్ చేశారు. ఇలా యాప్‌లో పెట్టుబడులు పెట్టే వారి సంఖ్య గణనీయంగా పెరగడంతో నిర్వాహకులు ఇదే అదనుగా బిచానా ఎత్తేశారు.



డోల్ యాప్ లోగో

చెప్పుకోలేక.. చెప్పకుండా ఉండలేక..

కొద్ది రోజులుగా డబ్బులు ఖాతాకు బదిలీ కాకపోవడంతో బాధితులు మోసపోయామని గుర్తించి లబోదిబోమంటున్నారు. ప్రస్తుతం వీరి పరిస్థితి ఎవరికీ చెప్పుకోలేక.. చెప్పకుండా ఉండలేక.. అన్న చందంగా తయారైంది. బాధితుల్లో ఎక్కువ మంది యువకులే ఉండగా వారు రూ.లక్షలు పెట్టుబడిపెట్టి నష్టపోయినట్లు తెలిసింది.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు
మార్కాపురం డీఎస్పీ జి వీరరాఘవరెడ్డి

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మార్కాపురం డిఎస్‌పి జి వీరరాఘవరెడ్డి అన్నారు. అంతర్జాలం ద్వారా మోసాలు పెరిగిపోతున్నాయని, దీని గుర్తించి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సైబర్ నేరాలు జరిగే విధానం పట్ల అవగాహన ఉంటే చాలా వరకు నేరాలను తగ్గించవచ్చని తెలిపారు. నకిలీ యాప్‌లను నమ్మి మోసపోవద్దని అన్నారు. సైబర్ నేరగాళ్ల ఆశ, భయం అనే రెండు అంశాల ఆధారంగా సైబర్ నేరాలు చేస్తున్నారని అన్నారు. ఏదైనా వ్యక్తికి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు వస్తాయని ఆశ చూపించడం ద్వారా, ఏదైనా వ్యక్తికి సంబంధించిన బ్యాంకు అకౌంట్ కానీ, పాన్ కార్డు గానీ, ఇతర అకౌంట్లు బ్లాక్ అవుతాయని గాని భయపెట్టడం ద్వారా వారి నుంచి వ్యక్తిగత సమాచారం తీసుకుని సైబర్ నేరం చేస్తున్నారని అన్నారు. కాబట్టి ప్రజలు ఈ యాప్‌ల వలలో పడి మోసపోవద్దని కోరారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే 1930, డయల్ 100కు కాల్ చేస్తే మీరు పోగొట్టుకున్న డబ్బులను చాలావరకు తిరిగి పొందేలా చేయవచ్చని తెలిపారు.

మృతి చెందిన చిన్నారి అక్షర

పిల్లలకు ఎలుకల మందు పెట్టి..

తానూ తిన్న తల్లి - ఒక బిడ్డ మృతి

ప్రజాశక్తి-టంగుటూరు

కుటుంబ కలహాల నేపథ్యంలో తల్లీ పిల్లలు ఎలుకల మందు తినగా వారిలో చిన్నారి మృతి చెందిన సంఘటన మండలం లోని కందులూరు గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. కందులూరు గ్రామానికి చెందిన అంబటి అనిల్, అనూష దంపతులకు ఇద్దరు సంతానం. అయితే అనిల్ గత కొంతకాలంగా చెడు వ్యసనాలకు బానిస అయి భార్యాపిల్లల్ని పట్టించు కోకుండా వేధిస్తుండడంతో మన స్తాపానికి గురైన భార్య అనూష ఎలుకల మందు తెచ్చుకుని తిని చనిపోవాలని నిర్ణయించుకుంది. ఆదివారం భర్త ఇంటిలో లేని సమయంలో తన కుమారుడు అఖిల్, కుమార్తె అక్షరలకు ఎలుకల మందు పేస్టు తినిపించి తాను కూడా తిన్నట్లు తెలిపారు. దీనితో తీవ్ర అస్వస్థతకు గురైన వారిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ 8 నెలల చిన్నారి అక్షర మృతి చెందింది. అనూష, అఖిల్ ఇద్దరూ ఇంకా గుంటూరులో చికిత్స పొందుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సమాచారం అందుకున్న టంగుటూరు ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా, సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగ నాథ్ గుంటూరు వెళ్లి బాధితులతో మాట్లాడారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రంగనాథ్ పేర్కొన్నారు.

ఇంటిలోకి దూసుకెళ్లిన లారీ

తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-పామూరు

చీకటి వ్యాపారంలో భాగంగా తెల్లరాళ్లను తరలిస్తున్న లారీ అదుపు తప్పి ఇంట్లోకి దూసుకుపోయిన సంఘటన బోడవాడ గ్రామంలో అర్ధరాత్రి జరిగింది. అందిన వివరాల ప్రకారం.. తెల్లరాళ్ల లోడుతో వెళుతున్న లారీ ఇర్లపాడు నుంచి గూడూరుకు వెళ్లాలి. రాత్రి అయినందున మొగిలిచర్ల రోడ్డులో వెళ్లవలసిన లారీ దారి తప్పి బోడవాడ గ్రామంలోకి వెళ్లింది. రోడ్డు అధ్వానంగా ఉండటంతో కరెంటు వైర్లు తగులుతాయని సైడుకు పోవటంతో రోడ్డు పక్కనే ఉన్న రావి యల్లమందయ్య ఇంటి వెనుక భాగం నుంచి ఇంట్లోకి దూసుకుపోయి లారీ తిరగబడింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని ఆ ఇంటి యజమాని యల్లమందయ్య ఊపిరి పీల్చుకున్నారు. పర్మిషన్ లేకుండా తెల్లరాళ్లను తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోలేదని పట్టణంలో చర్చించుకుంటున్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్‌యాదవ్ తెలిపారు.

ఇంట్లోకి దూసుకెళ్లిన తెల్లరాళ్ల లారీ

బొప్పా వెంకటేశ్వరరావు మాస్టారు మృతి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

చెరుకుపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు బొప్పా వెంకటేశ్వరరావు(61) మాస్టారు సోమవారం ఉదయం మృతి చెందారు. నిజాంపట్నం మండలం గరువుపాలెం గ్రామానికి చెందిన ఈయన దశాబ్దాలుగా చెరుకుపల్లిలో స్థిరపడ్డాడు. నియోజకవర్గ పరిధిలో అందరిలోనూ గుర్తింపు పొందిన వెంకటేశ్వరరావు మాస్టారు మృతి పట్ల స్థానికులు విచారం వ్యక్తం చేశారు. ఈయన ప్రస్తుతం నిజాంపట్నం మండలం నక్షత్ర నగర్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారంనాడే ఆయన తల్లి దశదిన కార్యక్రమం గరువుపాలెం గ్రామంలో నిర్వహించనుండగా ఉదయాన్నే గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆయనను వెంటనే రేపల్లె ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో గుంటూరు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, మాజీ శాసనసభ్యులు బుడా ఛైర్మన్ మల్లికార్జునరావు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు మృతదేహానికి నివాళులు అర్పించారు. వెంకటేశ్వరరావు మాస్టారుకు భార్య, ఇరువురు కుమారులు ఉన్నారు.

బదిలీ అయిన ఉద్యోగులకు సత్కారం

ప్రజాశక్తి-కొల్లూరు: మండల పరిధిలోని కిష్కిందపాలెం సచివాలయం లో బదిలీ అయిన ఉద్యోగులకు సోమవారం తోకలవానిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సత్కార కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా పంచాయతీ ప్రెసిడెంట్ టి కృష్ణమోహన్ మాట్లాడుతూ బదిలీలపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి వి సాంబశివరావు డిఏ కళ్యాణి వెల్ఫేర్ అసిస్టెంట్ రవీంద్రబాబు చిత్తశుద్ధితో పనిచేసి ప్రజల మన్ననలు పొందడం జరిగిందని అందుకే ఈ ఉద్యోగుల ముగ్గురిని సన్మానించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో ప్రజల పట్ల సానుకూలంగా ఉండి గ్రామంలోని సమస్యలు పరిష్కారం కోసం కషి చేయాలని ఆయన కోరారు ఉద్యోగులు ప్రజలు భాగస్వామ్యంతో జరిగే ప్రతి చోటా అభివద్ధి ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ జి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు షరీఫ్, కోటేశ్వరరావు, మహేష్ బాబు, వీఆర్వో ప్రసాద్, వార్డు మెంబర్స్ నాగమణి, శ్యామల, మాణిక్యరావు, పంచాయతీ గుమస్తా వి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి వివరాలు ప్రజాప్రతినిధులకు తెలపాలి: జడ్పీటీసీ

ప్రజాశక్తి-కారంచేడు

మండలంలో జరిగే అన్ని ప్రజా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి వివరాలను మండలంలోని ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని జడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీ శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో ఎంపీపీ నీరుకట్టు వాసు బాబు అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల రేషన్ షాపులకు డీలర్లను నియమించే క్రమంలో కనీస సమాచారం లేకుండానే నియామకాలు చేశారని తహశీల్దారును ప్రశ్నించగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వెంటనే నియామకాలు చేయాల్సి వచ్చిందని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కూలిన పశువుల ఆసుపత్రి పైకప్పు విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎంపీపీ వాసుబాబు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, ఎంపీడీఓ డీ విజయలక్ష్మి, తహసీల్దారు ఎస్ వెంకటరత్నం, పరిపాలనాధికారి లక్ష్మీనారాయణ, ఇంకొల్లు సీపీడీఓ తిరుమలశెట్టి ఝాన్సీ, డాక్టర్ జెస్సీరాణి, డాక్టర్ పార్టీనీ, ఇఓఆర్‌డి రమేష్ బాబు, ఎంఈఓ సత్యన్నారాయణ, ఏపీఎం మధుసూదనరావు, ఏపీఓ ప్రదీప్, కో ఆప్షన్ సభ్యులు ముల్లా నూర్ అహ్మద్, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహమ్మద్ రఫీకి ఘన నివాళి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్: తన గానామృతంతో శ్రోతలను ఉర్రూతలూగించిన మహమ్మద్ రఫీ చిరస్మరణీయుడని సప్తస్వర సంగీత కళాశాల ప్రిన్సిపాల్ కోటిరాజ్ కొనియాడారు. బాపట్ల జమేదారు పేటలోని సప్తస్వర సంగీత కళాశాలలో జరిగిన మహమ్మద్ రఫీ 43వ వర్ధంతి సభకు ఆమె అధ్యక్షత వహించారు. ఆరు ఫిలింఫేర్ అవార్డులతో, పద్మశ్రీ బిరుదుతో మహమ్మద్ రఫీ సన్మానింపబడ్డారని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహవర్మ మాట్లాడుతూ మొహమ్మద్ రఫీ దాదాపు 20వేల పాటల వరకు పాడారని తెలుగులో కూడా వేంకటేశ్వర మహాత్యం, తల్లా పెళ్ళామా, భలే తమ్ముడు, రామ్ రహీం, ఆరాధన తదితర చిత్రాలలో పాటలు పాడి తెలుగు సంగీత ప్రియులను కూడా ఎంతగానో అలరించారని పేర్కొన్నారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రిరావు మాట్లాడుతూ మహమ్మద్ రఫీ కవి భావానికి, నటుని హావభావాలకు అనుగుణంగా పాడి పాటకు ప్రాణం పోసేవారని, నేటికీ వారి పాటలు సజీవంగానే ఉన్నాయని ప్రశంసించారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ రఫీ సంగీత ప్రియుల హదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ సభలో అల్లూరమ్మ, ఎన్ కృష్ణ, ఎం జాకబ్, పువ్వాడ వెంకటేశ్వర్లు, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, అవ్వారి వెంకటేశ్వర్లు, రెంటాల మురళీ, రాధాకృష్ణమూర్తి, సీతారామాంజనేయులు రఫీ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

విగ్రహ ఏర్పాటుకు తీర్మానం పట్ల హర్షం

ప్రజాశక్తి-రేపల్లె: ఆధునిక నవయుగ సామాజిక విప్లవోద్యమ పితామహుడు మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహాన్ని రేపల్లె పట్టణంలో ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన నిమిత్తం కమిటీ ఏర్పాటుకు రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించడం పట్ల జై భీమ్ భారత్ పార్టీ రేపల్లె నియోజకవర్గ కన్వీనర్, బాపట్ల జిల్లా అధ్యక్షులు న్యాయవాది దోవా రమేష్ రాంజీ, బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ పెనుమాల సుబ్బారావు, రేపల్లె మండల కన్వీనర్ కర్ర బాబురావు హర్షం వ్యక్తం చేశారు. నవంబర్ 28 పూలే వర్ధంతి నాటికి స్థలాన్ని గుర్తించి విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. ఇందుకు ఆమోదం తెలిపిన మున్సిపల్ ఛైర్ పర్సన్ కట్టమంగ, వైస్ ఛైర్మన్లు గుజర్లమూడి ప్రశాంత్ కుమార్, తునుగుంట్ల విశ్వనాథ గుప్తా, మున్సిపల్ కమిషనర్ బందెల విజయ పార్థసారథి, సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

మద్యం దుకాణాన్ని తొలగించాల్సిందే!

- షాపు ఏర్పాటుపై మండిపడిన మహిళలు, విద్యార్థులు
- కలెక్టర్‌కు, తహశీల్దారుకు వినతి, వన్ టౌన్‌లో ఫిర్యాదు
- ఎమ్మెల్యే బలరాం, కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన స్థానికులు
- మద్దతిచ్చిన సిపిఎం, ప్రజాసంఘాలు, టిడిపి, డాక్టర్ సజ్జ హేమలత

ప్రజాశక్తి కథనానికి స్పందన

మద్యం దుకాణం ఎదుట ఆందోళన చేస్తున్న సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-చీరాల

నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే ప్రాంతం అయినా పట్టణ ప్రధాన కూడలి కూరగాయల మార్కెట్ వద్ద ప్రభుత్వం మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే మహిళలు,విద్యార్థులు ఇబ్బందికరంగా ఉంటుందంటూ ప్రజాశక్తి దినపత్రికలో 'బడి.. మార్కెట్.. మధ్యలో మద్యం షాపు', 'పట్టణ నడి బొడ్డున 'ప్రభుత్వ' మద్యమా?' అంటూ శని సోమవారాల్లో స్థానికుల సమస్యలపై ప్రచురితమైన ప్రజాశక్తి కథనాలకు విశేష స్పందన కనిపించింది. సోమవారం కూరగాయల మార్కెట్ వద్ద ప్రభుత్వ మద్యం దుకాణాన్ని వ్యతిరేకిస్తూ ఆ ప్రాంతంలోని దుకాణ నిర్వాహకులు నిరసన చేపట్టారు. వీరికి మద్దతుగా సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

మద్యం షాపును తొలగించాలని కోరుతూ వన్ టౌన్‌లో ఫిర్యాదు చేస్తున్న డాక్టర్ సజ్జా హేమలత

నిరసన కార్యక్రమాన్ని దుకాణం సోమవారం ఎదుట నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ ప్రాంతంలో కూరగాయల మార్కెట్, పచారీ దుకాణాలు అధికంగా ఉన్నాయని, మహిళలతో నిత్యం రద్దీగా ఉన్న ప్రదేశంలో మద్యం షాప్ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం తక్షణమే మద్యం షాప్ ఏర్పాటు పనులను నిలుపుదల చేయాలని, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా షాపు నిర్మాణం చేపడితే ఆందోళన తప్పదని, మద్యం షాపు నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని వారు హెచ్చరించారు. ఈ మేరకు ఆ ప్రాంత వాసులందరూ సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఆ ప్రాంతవాసులు కలెక్టర్ రంజిత్ బాషాకు తమ సమస్యను వివరిస్తూ మద్యం దుకాణాన్ని తమ ప్రాంతంలో నిలిపివేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. అదేవిధంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కమిషనర్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నేపథ్యంలో సాయంత్రం మహిళలందరూ పెద్దఎత్తున నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణం ఎదుట బైఠాయించి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు మద్యం దుకాణ ఏర్పాట్లను నిలిపివేసి మరోచోట ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం తహశీల్దారు ప్రభాకర్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు, పొన్నూరు మాజీ మున్సిపల్ చైర్మన్ సజ్జ హేమలత స్థానికులకు మద్దతుగా నిలిచారు. తహశీల్దారు కార్యాలయం నుంచి ఆమె ర్యాలీగా వెళ్లి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ మల్లికార్జున రావుకు ఫిర్యాదు చేశారు. ఆ ప్రాంతంలో మద్యం దుకాణాన్ని తొలగించాలన్నారు. అర్ధరాత్రి వేళలో మద్యం సరుకును షాపులో నింపాలని నిర్వాహకులు చూస్తున్నారని, తమ ప్రాంత మహిళలకు రక్షణ కల్పిస్తూ షాపును తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు ఎం బాబురావు, పి కొండయ్య, ఎల్ జయరాజు, ప్రజా వేదిక నాయకులు గుమ్మడి ఏసురత్నం, ఆ ప్రాంత వ్యాపారులు పచ్చి పులుసు వెంకటస్వామి, అమర ఆంజనేయులు, పెనుగొండ కిషోర్, పులిమి ఆదిశంకరరావు, గుంటూరు నారాయణ, చేబ్రోలు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

మణిపూర్ ఘటన అమానుషం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

మణిపూర్ సంఘటన అమానుషమని, అక్కడ జరుగుతున్న దాడులను కట్టడి చేయాలని కోరుతూ సోమవారం బాపట్ల పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించి, అనంతరం బాధితులకు సంఘీభావం తెలియజేస్తూ కొవ్వొత్తులు వెలిగించారు. మరణించిన వారి ఆత్మశాంతి కలగాలని అక్కడ పరిస్థితులు శాంతియుతంగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రవి ప్రదీప్, డాక్టర్ డేవిడ్ రాజు, గుదే రాజారావు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ప్రభాకర్, కేవివి నాయకులు కోట వెంకటేశ్వర్‌రెడ్డి, కాగిత కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

మణిపూర్ ఘటనపై న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-బాపట్ల

మణిపూర్‌లో మానవ హక్కులను ఉల్లంఘించి మహిళలపై జరిగిన అత్యాచారాలు, హత్యలకు నిరసనగా బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు భీమా లీలా కృష్ణ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం విధులను బహిష్కరించి కోర్టు ప్రాంగణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. భీమా లీలా కృష్ణ మాట్లాడుతూ మణిపూర్ సంఘటనపై బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది ఆదిశేషు విఠల్‌బాబు హత్యకు నిరసన తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు జడ్ బాషా, సి రవికుమార్, చలపతిరావు, స్టాలిన్, ఇమ్మడిశెట్టి సతీష్, ద్వారపల్లి ఫిలిప్, యెనుమల భాస్కర్‌గౌడ్, సిహెచ్ ఆంజనేయులు, దగ్గుమల్లి కిరణ్, యలవల నరేష్, మహిళా న్యాయవాదులు నాగమోహిని, కత్తి నాగలక్ష్మి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-అద్దంకి

మండలంలోని బొమ్మనంపాడు పొలాలలో న్యాయవాదిని అత్యంత దారుణంగా హత్యచేసి పూడ్చివేసిన ఘటన పాఠకులకు విదితమే. ఇందుకు నిరసనగా సోమవారం అద్దంకి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మురకొండ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా మురకొండ చంద్రశేఖర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి న్యాయవాది విఠల్‌బాబుకు గ్రామానికి చెందిన మరో కక్షిదారుడుకు పొలం గురించి కోర్టులో కేసు నడుస్తుంది. ఈ క్రమంలో కక్షిదారుడు న్యాయవాదిని రాజీ చేసుకుందామని నమ్మించి అత్యంత దారుణంగా హత్య చేసి పూడ్చివేయడం క్షమించరాని నేరమన్నారు. ఈ కార్యక్రమంలో గద్దల గోపాల్, వి వీరనారాయణ, కరి రామకృష్ణారావు, మాత శ్రీనివాసరావు, సుభాష్‌బాబు, రత్తయ్య, గృహలక్ష్మి, నాగేశ్వరమ్మ, పంచాగ్నుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే భవితకు భరోసా: నరేంద్ర

ప్రజాశక్తి-కర్లపాలెం

నాగరాజుపాలెం గ్రామంలో ప్రజలతో బాపట్ల టిడిపి బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రంలోని ప్రజల భవితకు భరోసా లభిస్తుందని టిడిపి బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ప్రతి ఇంటికీ తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికీ తెలుగుదేశం, మీ మాట-నా బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం కర్లపాలెం మండలంలోని నాగరాజుపాలెం గ్రామంలో నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ విధానాలను వివరిస్తూ మహిళలకు ప్రాధాన్యతను ఇస్తూ వారికి చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని, టిడిపి ఇటీవల ప్రకటించిన మినీ మెనిఫెస్టో, భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు అందజేసి ఆశీర్వదించాలని కోరారు. ముందుగా గ్రామంలో ఉన్న దర్గాలో ఇమామ్‌లతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి కార్యక్రమం ప్రారంభించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామపెద్దలు చెప్పిన సమస్యలు అన్నింటిని పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల నాయకులు, నాగరాజుపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోను వివరించేందుకే 'క్యాంపెయిన్'

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మహాశక్తి కార్ కాంపెయిన్ ప్రారంభిస్తున్న ఆనందబాబు

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టోను ముందుకు తీసుకు వెళ్లేందుకు మహాశక్తి కార్ క్యాంపెయిన్ చేపడుతున్నట్లు మాజీమంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు తెలిపారు. వేమూరులో మహాశక్తి కార్ క్యాంపెయిన్‌ను ఆయన ప్రారంభించారు. ఆనందబాబు మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా జాతీయ పార్టీ పిలుపు మేరకు మహాశక్తిని ప్రారంభించామని, తల్లికి వందనం కార్యక్రమం ద్వారా బిడ్డకు ఏడాదికి రూ.15 వేలు, 18 ఏళ్లు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద రూ.15 వేలు నేరుగా వారి ఖాతాలో జమ చేస్తారని అన్నారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు టికెట్ లేకుండా ఉచిత ప్రయాణం వంటి సౌకర్యాలు కల్పించబడతాయని అన్నారు. మినీ మేనిఫెస్టో, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని వేమూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఇంటింటికీ కార్ క్యాంపెయిన్ ద్వారా తిరిగి పథకాలను వివరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళా అనుబంధ విభాగం మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

మద్యం షాపు ఏర్పాటుపై కౌన్సిల్ అభ్యంతరం

- మార్కెట్ వద్ద దుకాణాన్ని తొలగించాలన్న పాలకవర్గం
- ప్రశాంతంగా ముగిసిన కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-చీరాల

మద్యం షాపు వద్దంటూ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ బాలకృష్ణ

పబ్లిక్ ప్రాంతంలో ప్రభుత్వ మద్యం దుకాణం ఏర్పాటును వ్యతిరేకిస్తూ ప్రజాశక్తి దినపత్రికలో 'పట్టణ నడిబొడ్డున 'ప్రభుత్వ' మద్యమా?' అనే శీర్షికతో ప్రచురించిన కథనా నికి మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు స్పందించారు. మద్యం షాప్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆ ప్రాంతవాసులు, మహిళలు, విద్యార్థులు ఎదుర్కొనే ఇబ్బందులను ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, చైర్మన్ శ్రీనివాస రావు దృష్టికి తీసుకువెళ్లి షాపు ఏర్పాటును నిలిపివేయాలని కోరారు. అధికారులందరూ తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. సోమవారం చీరాల పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశపు మందిరంలో కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్మన్ జంజనం శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో ప్రభుత్వ మద్యం దుకాణాన్ని పెట్టేందుకు పనులు జరుగుతున్నాయని, నిత్యం రద్దీగా ఉంటే దుకాణాల సముదాయ ప్రాంతంలో మద్యం దుకాణం ఉండటం ఇబ్బందికరమని, వీటిని వెంటనే తొలగించాలని కోరారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ.. దుకాణం ఏర్పాటుపై పరిశీలిస్తామని అన్నారు. సమావేశంలో కమిషనర్ కె రామచంద్రారెడ్డి, మున్సిపల్ డీఈ ఏసయ్య, విద్యుత్తు డీఈ శ్రీనివాసరావు, వేటపాలెం తహసీల్దారు అశోక్‌వర్ధన్, ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారులకు పులిహోర పంపిణీ



పులిహోర పంపిణీ చేస్తున్న వెల్లంపల్లి

ప్రజాశక్తి-బాపట్ల: బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయానికి స్పందనలో అర్జీదారులకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం అల్పాహారం అందజేశారు. కలెక్టరేట్ వద్ద ప్రత్యేకంగా టెంట్ ఏర్పాటు చేసి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పులిహోర, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రతివారం నిర్వహించే సేవా కార్యక్రమాలకు ఈవారం ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు, వాసవి సేవా సమితిల సమాఖ్య జిల్లా అధ్యక్షులు వెల్లంపల్లి సత్యనారాయణ, కావలి రెడ్ క్రాస్ సబ్ బ్రాంచి చైర్మన్ వి ప్రకాష్ కొంతమేర సహాయ సహకారాలు అందజేశారని బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణ భట్టు తెలిపారు. కార్యక్రమంలో డివి రమణబాబు, బూర్లె రామ సుబ్బారావు, బాలకృష్ణ, సత్యనారాయణ రాజు, అవ్వారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సొన భూముల్లో పట్టాలు ఎలా ఇస్తారు..?

• తహశీల్దారుపై ఆమంచి ఆగ్రహం • ముందస్తుగా మోహరించిన పోలీస్ బలగాలు

ప్రజాశక్తి-వేటపాలెం

సోనలను పూడ్చి పట్టాలు ఎలా ఇస్తారంటూ ఆమంచి కృష్ణమోహన్ లేఅవుట్ వద్ద కూర్చోవడంతో ఉద్రిక్త వాతావరణం చేసుకుంది. తహశీల్దారు వచ్చి సమాధానం చెప్పే వరకు వెళ్లేది లేదంటూ భీష్మించుక్కూర్చున్నారు. ఈ సంఘటన మండల పరిధిలోని చల్లారెడ్డి పాలెం పంచాయతీ వివేకానంద కాలనీ పక్కన లేఅవుట్ వద్ద సోమవారం జరిగింది. ఆమంచి కృష్ణమోహన్ లేఔట్ వద్ద తిష్టవేసి కూర్చున్నారన్న విషయం తెలుసుకొని ఆయన అనుచరులు వందల సంఖ్యలో చేరుకున్నారు. ఈ నేపథ్యంలోనే ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసు బలగాల భారీగా మోహరింపు జరగటంతో అక్కడ ఎలాంటి ఉద్రిక్తలు తలెత్తుతాయోనని ప్రజలు ఊపిరి బిగబట్టి ఉన్నారు. నాయనపల్లి రెవెన్యూ విలేజ్ సర్వేనెంబర్ 75/3 లో మొత్తం 15 ఎకరాల 80 సెంట్లు ఆర్ఎస్ఆర్ రెవెన్యూ రికార్డు ప్రకారం సోన కాలువగా ఉంది. ఈ భూమిలో పడమర వైపు 2003వ సంవత్సరంలో ఎస్సీ, బీసీలకు 107 మంది నిరుపేదలకు పట్టాలు మంజూరు చేశారు. అయితే వారికి నేటి వరకు ఎలాంటి పొజిషన్ చూపించలేదు. ఈ నేపథ్యంలో పట్టాలు మంజూరు చేసిన వారికి పొజిషన్ చూపించాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ఆదేశాల మేరకు రెవెన్యూ యంత్రాంగం గత వారం రోజుల నుంచి ఈ భూములను చదును చేసి లబ్ధిదారులకు పొజిషన్ చూపాలని లేఅవుట్ వేశారు. ఈ విషయం తెలుసుకున్న ఆమంచి కృష్ణమోహన్ నేరుగా తన అనుచరులతో లేఅవుట్ వద్దకు వచ్చి కూర్చున్నారు. ఆమంచి ఎందుకు కూర్చున్నారో అర్థం కాక

అధికారులతో మాట్లాడుతున్న ఆమంచి కృష్ణమోహన్

అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ద్వారా సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్ఐ జి సురేష్ వేగంగా సంఘటన స్థలానికి చేరుకున్నారు. కొద్దిసేపటికి చీరాల రూరల్ సిఐ ఎ మల్లికార్జునరావు వచ్చారు. బాపట్ల స్పెషల్ బ్రాంచ్ సిఐ అలహరి శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి వచ్చి నేరుగా ఆమంచి కృష్ణమోహన్‌తో మాట్లాడారు. స్పెషల్ బ్రాంచ్ సిఐ అలహరి శ్రీనివాసరావు తన వాహనం ఎక్కి వెళుతుండగానే సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్ఐలు ఒకరి వెంట ఒకరు సంఘటన స్థలానికి క్యూ కట్టారు.

పోలీసుల రాకను చూసిన స్థానికులు ఏమి జరుగుతుందోనని ఆందోళన, ఉత్కంఠతో ఎదురు చూశారు. ఎట్టకేలకు మధ్యాహ్నం 12:30 గంటలకు వేటపాలెం మండల తహశీల్దార్ యు అశోక్‌వర్ధన్ లేఔట్ వద్దకు వచ్చారు. వీఆర్వో కోటేశ్వరరావు గ్రామ సర్వేయర్ శివప్రసాద్, మండల సర్వేయర్ సాయికృష్ణలతో మాట్లాడారు. అక్కడ మ్యాప్ పరిశీలించి నేరుగా ఆమంచి కృష్ణమోహన్ వద్దకు వెళ్లి 2003లో ఇచ్చిన పట్టాలకు పొజిషన్ మాత్రమే చూపుతున్నామని వివరణ ఇచ్చారు. సోనలను పూడ్చి పట్టాలు ఇవ్వటం ప్రజలను మోసగించడం అవుతుందని ఆయన తహశీల్దారును ప్రశ్నించారు.

ఆమంచి కృష్ణమోహన్ మీడియాతో మాట్లాడుతూ ఐదు రోజులలో తహశీల్దారు పరిశీలించి సోనలను తవ్విస్తామని హామీ ఇచ్చారు. ఐదు రోజులు కాదు పది రోజులు ఎదురు చూస్తాను అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అసలు చట్టంలో సోనలను పూడ్చమని, పట్టాలు ఇవ్వమని ఎక్కడా లేదు ఇలాంటి ఆటను ప్రోత్సహించడం సరైన పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. తహశీల్దారు మాట్లాడుతూ గతంలో 2003 సంవత్సరంలో 107 మందికి నిరుపేదలకు పట్టాలు మంజూరు చేశారని, అయితే వారికి అప్పటి నుంచి భూమి మీద పొజిషన్ చూపించలేదని అన్నారు. వారికి పొజిషన్ చూపేందుకు సిద్ధం చేస్తున్నామని, ఎక్కడా కొత్తగా ఎలాంటి లేఅవుట్ వేయటం లేదని, ఈ నేపథ్యంలోనే ఇక్కడ సొనలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, కొత్త లేఔట్ లేకుండా పాత లేఔట్‌ను కొనసాగిస్తామని ఈ సందర్భంగా తహశీల్దారు తెలిపారు. ఒకానొక టైంలో ఇటు బలరాం వర్గీయులు అటు ఆమంచి వర్గీయులు భారీ ఎత్తున మోహరించి ఉండటంతో ఏ క్షణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తుతాయోనని ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఎలాంటి వివాదం కూడా లేకుండా ఆమంచి వెనుతిరగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

స్పందన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి: ఎస్‌పి

స్పందన కార్యక్రమంలో ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులను చట్ట పరిధిలో త్వరితగతిన విచారించి పరిష్కరించాలని జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'స్పందన' కార్యక్రమాన్ని ఎస్‌పి నిర్వహించారు. స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు వారి సమస్యలను ఎస్‌పికి విన్నవించుకున్నారు. వారు ఇచ్చిన అర్జీలను ఎస్‌పి పరిశీలించి వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూరేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 'స్పందన' ఫిర్యాదులు పునరావృతం కాకుండా పరిష్కరించాలన్నారు. స్పందన కార్యక్రమానికి ఎక్కువగా కుటుంబ కలహాలు, ఆర్థికపరమైన నేరాలు, ఆస్తి తగాదాలు, ఇతరత్రా కారణాలతో 80 పిటిషన్లు వచ్చాయి. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి మహేష్, స్పందన సెల్ ఇన్‌స్పెక్టర్ వి మాలకొండయ్య పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడండి

ప్రజాశక్తి-బాపట్ల

స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఆహార ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేసి డ్వాక్రా సంఘాల సభ్యుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందించాలని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి కోరారు. సోమవారం బాపట్ల పాత బస్టాండు ఆటో స్టాండ్ వద్ద స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే అనేక ఉత్పత్తులను నెలలో ఒకరోజు పాత బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసే

స్టాల్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోన

స్టాల్స్ ద్వారా విక్రయిస్తారని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహించేందుకు ఈ స్టాల్స్ ద్వారా విక్రయించే ఆహార పదార్థాలను కొనుగోలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్, మెప్మా నాయక్, విశ్వనాథం, అర్బన్ స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై స్పందించని అధికార, ప్రతిపక్షాలు

- మణిపూర్ ప్రజలకు రక్షణ కల్పించాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు

ప్రజాశక్తి-చీరాల

మణిపూర్ ఘటన దేశవ్యాప్తంగా సంచలన రేకెత్తిస్తున్నప్పటికీ రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు స్పందించకపోవడం దుర్మార్గమైన చర్య అని రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు అన్నారు. మణిపూర్ మారణకాండను నిరసిస్తూ సోమవారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు లింగం జయరాజు అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్‌లో జరిగిన దుర్మార్గమైన సంఘటనలపై మణిపూర్ ముఖ్యమంత్రి, కేంద్ర హోం, ప్రధానమంత్రి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయ్యాలని డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంశాంతి

మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు ఎల్ జయరాజు

భద్రతలు కల్పించి రాష్ట్ర ప్రజలకు రక్షణ కల్పించాలని, మణిపూర్ ప్రజలకు సంఘీభావం తెలుపుతూ సమావేశం నిర్వహించారు. సమావేశం తీర్మానం మణిపూర్ ప్రజల సంఘీభావ రౌండ్ టేబుల్ సమావేశానికి వహించారు. రాజ్యాంగం పట్ల, చట్టబద్ధ పాలన పట్ల, మానవ హక్కుల పట్ల, మైనారిటీల మాన ప్రాణాల పట్ల ఇంత చులకన భావం ఉన్న బీజేపీకి ఒక రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత ఈ దేశంలో లేదని అన్నారు. కానీ మన రాష్ట్రంలోని అధికార ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఈ విషయం నోరు మెదపకపోవడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. మోడీ దుర్మార్గమైన దారుణమైన విధానాలపై జగన్, చంద్రబాబు, పవన్ లు మాట్లాడలేనివారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఇప్పటికైనా మోడీ మొద్దు నిద్ర వీడి మణిపూర్ రాష్ట్రంలో ప్రజలకు రక్షణ కల్పించి వారిపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో పలు తీర్మానాలను చేశారు. త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి ఎన్ బాబురావు, వసంతరావు, కొండయ్య, ప్రజా చైతన్య వేదిక గుమ్మడి ఏసురత్నం, దళిత బహుజన ప్రజాసంఘాలు నాయకులు నూకతోటి బాబూరావు, దాసరి ఇమ్మానియేలు, మోహన్ కుమార్ ధర్మా, శీలం వెంకటేశ్వర్లు, కట్టా రాజ్ వినయ్ కుమార్, దుడ్డు విజయ్ సుందర్, మణికుమార్, జనసేన గూడూరు శివరాం ప్రసాద్, కోటి ఆనంద్, టి లక్ష్మీప్రసాద్, ఎ రామారావు, పావులూరి చిరంజీవి కె రామారావు, జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని కొమర్నేనివారిపాలెం, రమణాయపాలెం గ్రామాలకు చెందిన గర్భిణీ మరియు బాలింతలకు 15 రకాల ఆహార పదార్థాలను క్లబ్ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చెరుకూరు ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డి కృష్ణజ్యోతి హాజరయ్యారు. పౌష్టికాహారం తీసుకుంటూ గర్భిణులు జాగ్రత్తలు పాటించి ఆరోగ్యమైన బిడ్డలను జన్మనివ్వాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, కోమటి ఆంజనేయులు, పి చంద్రం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రోగులకు కళ్లజోళ్లు అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని చింతమోటు గ్రామంలో సోమవారం గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోగులకు కళ్లజోళ్లు అందజేశారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని లంక గ్రామాలలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఆపరేషన్ చేయించి వారికి నేడు కళజోళ్ళు అందించినట్లు సంస్థ అధినేత కైతేపల్లి షాలేంరాజ్ తెలిపారు. చింతమోటు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయంలో సంస్థ సభ్యులు యాన్సం సురేష్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

తోకలవానిపాలెంలో అంగన్‌వాడీ సమావేశం

ప్రజాశక్తి-కొల్లూరు

తోకలవానిపాలెం గ్రామ పంచాయతీలో సోమవారం సెక్టర్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సెక్టర్ మీటింగునకు ముఖ్య అతిథిగా తోకలవానిపాలెం గ్రామ సర్పంచ్ టి కృష్ణమోహన్ హాజరయ్యారు. ఈ సమావేశంలో సిడిపిఓ జి విజయలక్ష్మి మాట్లాడుతూ ఆగస్టు రెండో తేదీ నుంచి గర్భిణులకు, బాలింతలకు సరుకులు, బియ్యం, పప్పు, నూనె, వైఎస్ఆర్ కిడ్స్, ఆన్లైన్లో ఉన్న బాలింతలు, గర్భిణులకు టిహెచ్ఆర్ ఇస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ బి విజయరాణి సూపర్‌వైజర్ వైఆర్‌పి నాగరాజకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు 23 మంది హాజరయ్యారు.

విద్యతో భావితరం పదిలం

ప్రజాశక్తి-పర్చూరు

బలహీనతలు భావి జీవితాలను దెబ్బతీస్తాయని క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నతమైన జీవితానికి ఉపయోగపడుతుందని జూనియర్ సివిల్ జడ్జి పి శాంతి అన్నారు. మండలంలోని నాగులపాలెం బాలయోగి గురుకుల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ గౌరవప్రదంగా జీవించేందుకు, ఆర్థికంగా ఎదిగేందుకు విద్య ఎంతో కీలకమన్నారు. అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళల అక్రమ రవాణా పెరుగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువగా నమ్మే వ్యక్తులే మోసం చేసే వీలుంటుందని హెచ్చరించారు. అనంతరం వసతి గృహాన్ని సందర్శించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. అంతర్గత రోడ్డు అధ్వానంగా ఉండటంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్న సంగతిని గమనించామన్నారు. ప్రిన్సిపాల్ విశ్వరాణి అధ్యక్షత వహించారు.

సంక్షేమ పథకాలతో ఉపయోగం

ప్రజాశక్తి-నిజాంపట్నం

బావాజీపాలెం సర్పంచ్ మహమ్మద్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో సోమవారం పాలెం పంచాయతీలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మోపిదేవి వెంకటరమణారావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పేద ప్రజల కుటుంబాల యొక్క అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సభ్యులు నర్రా సుబ్బయ్య, నిజాంపట్నం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మోపిదేవి విజయనిర్మల సుబ్బారావు, ఎంపీటీసీ నాజర్‌ఖాన్, మాజీ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇస్మాయిల్, ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, మండల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల స్టంట్‌లో భాగమే యుసిసి

- ప్రజల భావోద్వేగాలతో మైండ్ గేమ్ ఆడుతున్నారు..
- శాసనమండలి సభ్యులు కెఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశంలోని ప్రజాసమస్యలు గాలికొదిలేసి అమలుకు సాధ్యం కాని యుసిసి (ఏకరూప పౌరస్మృతి)ని తేవటానికి ప్రయత్నాలు చెయ్యటం ప్రజల భావోద్వేగాలతో మైండ్ గేమ్ ఆడటం తప్ప మరొకటి కాదని శాసనమండలి సభ్యులు కెఎస్.లక్ష్మణరావు తెలిపారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'ఏక పౌరస్మృతి' అనే అంశంపై సెమినార్ సోమవారం జరిగింది. సెమినార్‌కి సంఘం జిల్లా కన్వీనర్ ఏవి పుల్లారావు అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ యుసిసి ని అమలు చేస్తే దేశంలో అందరికీ మతాచారాలతో సంబంధం లేకుండా ఒకే విధమైన వివాహం చేసుకోవాలనే చట్టం తేవటం సాధ్యమేనా? అని ప్రశ్నించారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం,ఉద్యోగుల తొలగింపు వంటి వాటినుంచి ప్రజల దష్టిని మళ్ళించటం.. ఒక వర్గానికి వ్యతిరేకంగా మెజారిటీ వర్గాన్ని ఎగదోసి ఓట్లు రాల్చుకోవటమే పాలకుల ఉద్దేశమన్నారు. యుసిసి ప్రతిపాదనను కాదన్న వారందరూ దేశ సమైక్యతకు, అభివద్ధికి ఆటంకులుగా చిత్రించాలని పథకం పన్నారని చెప్పారు. మోడీకి యుసిసి ప్రధానం కాదని, 2024లో ఎన్నికలు పూర్తయ్యే వరకూ యుసిసిపై ఎడతెగని చర్చలు నడవాలని, సమస్యల నుండి ప్రజల దష్టిని మళ్లించాలన్నదే వారి వ్యూహమన్నారు. మోడీ ప్రభుత్వ అనుచిత నిర్ణయం పట్ల దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఈ సమస్యపై రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్షాలు నోరు మెదపక పోవటం దురదష్టకరమని తెలిపారు కార్యక్రమంలో జెవివి నాయకులు డాక్టర్ హరిబాబు, యు టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రవి, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు శేషయ్య, ఇతర సంఘాల ప్రజా సంఘాల నాయకులు కంకణాల ఆంజనేయులు, బి.రఘు రామ్, పెన్షనర్స్ అసోసియేసన్ నుంచి సిహెచ్ రాంబాబు, డివైఎఫ్ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రకాష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు పాల్గొన్నారు.

వేణుగోపాల్ కాదు కలెక్షన్ గోపాల్

- దర్శిని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చాడు..
- ముండ్లమూరు బహిరంగ సభలో నారా లోకేష్...

ప్రజాశక్తి-ముండ్లమూరు, ఒంగోలు బ్యూరో

'దర్శి రూపురేఖలు మార్చేస్తాడని భారీ మెజారిటీతో మీరు మద్దిశెట్టి వేణుగోపాల్‌ని గెలిపించారు. దర్శి అభివద్ధి చెందిందా? మీ జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? వేణుగోపాల్ జీవితం మాత్రం మారిపోయింది. హైదరాబాద్‌లో రూ.7 కోట్లు పెట్టి విల్లా కొన్నాడు. దర్శి నియోజకవర్గంలో 80 ఎకరాల భూమి కొన్నాడు. మార్టూరులో ఒక గ్రానైట్ ఫ్యాక్టరీ కొన్నాడు. దర్శిని అవినీతికి కేర్ ఆఫ్ అడ్రస్‌గా మార్చాడు. అందుకే ఆయన పేరు మార్చా.. ఆయన పేరు వేణుగోపాల్ కాదు కలెక్షన్ గోపాల్.. తమ్ముడు శ్రీధర్ తో పాటు ఐదు మండలాలకు ఐదుగురు బంధువులను కలెక్షన్ ఏజెంట్లుగా నియమించాడు.' అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. యువగళం పాదయాత్రలో భాగంగా ముండ్లమూరు సోమవారం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 2019లో ఉమ్మ ప్రకాశం జిల్లాలో వైసిపి ఎనిమిది సీట్లు గెలిచిందని, టిడిపి ఎమ్మెల్యేని కూడా పార్టీలో చేర్చుకున్నారని చెప్పారు. పార్టీ లో ఎన్నో పదవులు అనుభవించి కొంత మంది పార్టీని వదిలిపెట్టి వెళ్లిపోయారని, వాళ్ళందరికీ థాంక్స్ అని వారు వెళ్లిపోయిన తర్వాత పార్టీ బలోపేతం అయ్యిందని పేర్కొన్నారు. వైసిపికి ఇప్పుడు 9 ఎమ్మెల్యేలు ఉన్నారని, అంటే జిల్లా అభివద్ధిలో దూసుకెళ్ళాలి కదా.. కానీ ఉమ్మడి ప్రకాశం జిల్లాకి జగన్ పీకింది ఏమిటని ప్రశ్నించారు. నడికుడి – కాళహస్తి పనులు రైల్వే పనులు పూర్తి అయ్యాయా..? అని అడిగారు. నేషనల్ ఇండస్ట్రియల్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటు కోసం టిడిపి హయాంలో భూసేకరణ చేశామని, ఆ ప్రాజెక్ట్ జగన్ పాలనలో ఎత్తిపోయిందన్నారు. దొనకొండ వద్ద ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చెయ్యాలని టిడిపి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఆ ప్రాజెక్టుని జగన్ ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. 12 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే ఏషియన్ పల్ప్ అండ్ పేపర్ పరిశ్రమను తీసుకొస్తే జగన్ తన్ని తరిమేసాడని, అది వచ్చి ఉంటే ఇక్కడ సుబాబుల్, జామాయిల్ రైతులకు ఎంతో మేలు జరిగేదని అన్నారు. 9 మంది ఎమ్మెల్యేలు, 2 ఎంపీలు చర్చకు రావాలని, ఎవరి హయాంలో ప్రకాశం అభివద్ధి చెందిందో చర్చకు తాను రెడీ అని చెప్పారు. బోదనంపాడు గ్రామంలో సర్వే నెం. 227 లో దళితులకు చెందిన 25 ఎకరాల భూమిని కలెక్షన్ గోపాల్ కబ్జా చేశాడన్నారు. పోలవరం ఇసుక రీచ్ ల నుండి కోట్లాది రూపాయల ఇసుకను కలెక్షన్ గోపాల్ దోచేస్తున్నాడని చెప్పారు. దోపిడీలో కలెక్షన్ గోపాల్ రూటే సెపరేటన్నారు. దర్శిలో ఏ అధికారినీ ఎక్కువ కాలం పనిచెయ్యనివ్వడన్నారు. ఎందుకంటే ఎస్సై పోస్టు బదిలీకి రూ.15 లక్షలు, సిఐకి 20 లక్షలు, తహశీల్దార్‌కి రూ.20 లక్షలు వసూలు చేస్తాడన్నారు. వైసిపి సర్పంచులు, కార్యకర్తలను కూడా వదలడం లేదన్నారు. ఏ అభివద్ధి కార్యక్రమం జరగాలన్నా లక్షకు 10 వేలు కమిషన్ ఇవ్వాల్సిందేనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చెయ్యాలన్నా కలెక్షన్ గోపాల్‌కి కప్పం కట్టాల్సిందేనన్నారు. సర్పంచ్, ఎంపిటిసికి రూ.20 లక్షలు, ఎంపిపి, జెడ్పిటిసిలకు రూ.30 లక్షల నుండి కోటి రూపాయల వరకూ రేటు పెట్టి అమ్మేశాడన్నారు. సింగిల్ విండో, ఏఎంసి ఛైర్మెన్ పదవులు కూడా వేలం వేసి అమ్మేశాడని చెప్పారు. జనాలు ఉండలేని చోట సెంటు స్థలాలు ఇచ్చి లెవెలింగ్ పేరుతో రూ.3 కోట్లు కొట్టేశాడన్నారు. దర్శిలో ఎవరు వెంచర్ వెయ్యాలన్నా ఎకరానికి రూ.5 లక్షలు కప్పం కట్టాల్సిందేనన్నారు. కలెక్షన్ గోపాల్ రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకి ఎక్స్ పోర్ట్ చేస్తాడని, బల్లు ఖాళీగా రాకుండా వచ్చేప్పుడు ఇతర రాష్ట్రాల లిక్కర్ తెప్పిస్తాడని ఆరోపించారు. కలెక్షన్ గోపాల్ చేసిన అవినీతి మొత్తం చెప్పాలి అంటే ఒక రోజు పడుతుందన్నారు. గ్రామాలు, మండలాల వారీగా దోపిడీ వివరాలు త్వరలోనే మా నాయకులు ప్రెస్‌మీట్లు పెట్టి చెబుతారని చెప్పారు. దర్శి లో టిడిపి జెండా ఎగరేయాలని, దర్శి చరిత్ర లో ఎప్పుడూ జరగని అభివద్ధి చేస్తామని తెలిపారు. దొనకొండలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తాం. ఎయిర్‌పోర్ట్ అభివద్ధి చేస్తామని చెప్పారు. దర్శిలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

పాదయాత్రలో పాల్గొన్న జనం

భారీగా హాజరైన జనం

దర్శి నియోజకవర్గంలో ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు నారా లోకేష్ బహిరంగ సభకు పెద్ద ఎత్తున జనసమీకరణ చేశారు. శంకరాపురం నుండి భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గత వారం రోజులుగా ప్రత్యేకంగా ప్రణాళిక ఏర్పాటు చేసుకుని ఒంగోలు పార్లమెంటు ఇన్‌చార్జి జనార్ధనరెడ్డి, నూకసాని బాలాజీ, దామచర్ల సత్య, జనార్ధన్‌తో పాటు అందరూ ముండ్లమూరులో జరిగిన సభను విజయవంతం చేయడంలో సఫలీకృతులయ్యారు. ఈ పాదయాత్రకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా క్యాంపు వద్ద గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, స్వామి, ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, పరిశీలకులు బ్రహ్మయ్య చౌదరి పాదయాత్రలో పాల్గొన్నారు. ముండ్లమూరు మండలంలో పాదయాత్ర విజయవంతానికి ప్రధానంగా మాజీ ఎంపిపి మందలపు వెంకట్రావు పార్టీ తోడ్పడ్డారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, బొమ్మరెడ్డి ఓబులరెడ్డి, వెంకటేశ్వర్లు, ఎన్ శివకోటేశ్వరరావు, నెమలయ్య, దర్శి నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి నాయకులు గోరంట్ల రవికుమార్, ముండ్లమూరు నాయకులు మేదరమెట్ల వెంకట్రావు, సోమేపల్లి శ్రీనివాసరావు, శంకరాపురం సర్పంచ్ మహేశ్వరి, గంగినేని శేషగిరిరావు, మానం నరసింహారావు, పిచ్చిరెడ్డి, గజ్జెల సుబ్బారెడ్డి, సుంకర రాఘవరెడ్డి, బద్రి గోపాల్, తాళ్లూరి నాయకులు కొండారెడ్డి, తురకపాలెం సర్పంచ్ చంద్రగిరి వెంకటరెడ్డి, మానం రమేష్, దర్శి నాయకులు దానం సుబ్బారావు, శోభారాణి, మారెళ్ల వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, వెంకట్రావు, యాదగిరి వాసు, కురిచేడు నాయకులు సుబ్బారావు, నాగరాజు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన వేంపాడు రైతులు

ముండ్లమూరు మండలం, వేంపాడు గ్రామస్తులు లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ గ్రామంలో తమకు 400 ఎకరాల పొలం ఉందని.. ఇక్కడ రైతులంతా రెండు ఎకరాల పొలం ఉన్న సన్న,చిన్నకారు రైతులేనన్నారు. తమ పొలాలకు నీరు ఇచ్చేందుకు గత ప్రభుత్వం నీటి పథకాన్ని మంజూరు చేసిందన్నారు. దాని నుండే గత 20ఏళ్లుగా మాకు నీరు అందుతోందన్నారు. నీరు అందించే మోటార్లు కాలిపోయి, పైపులైన్లు పాడైపోయి నేడు ప్రాజెక్టు నిరుపయోగంగా ఉందన్నారు. నీటి ప్రాజెక్టును పునరుద్ధరించి నీరు అందించాలన్నారు. నారా లోకేష్ స్పందిస్తూ టిడిపి అధికారంలోకి రాగానే వేంపాడు రైతులకు సాగునీరందించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పునరుద్ధరిస్తామన్నారు.

ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు: గొట్టిపాటి

అద్దంకి: నాలుగేళ్ల క్రితం జనం ఒక్క ఛాన్స్ ఇచ్చిన పాపానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కరోనా వైరస్ కంటే ప్రమాదకరమైన జగనోరా వైరస్ సోకిందని, అభివద్ధి లేదని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజలు కష్టాల్లో ఉంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం దోపిడీ దొంగల తీరుగా మారిందన్నారు. ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందన్నారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేశారని, సైకో పాలకులపై ప్రజల్ని చైతన్యం చేయడానికి సరిగ్గా ఐదు నెలల క్రితం "యువగళం పాదయాత్ర"తో కుప్పంలో తొలి అడుగు వేసిన లోకేష్ యువగళం..జనగళమైంది. యువత తమ భవిత కోసం సైన్యమై వెంట నడుస్తున్నారని.. ప్రజల కష్టాలు వింటూ కన్నీళ్లు తుడుస్తూ.. ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. పాదయాత్ర అద్దంకి నియోజకవర్గంలో రెండు రోజుల పాటు జరిగిందని, మొదటి రోజు పాదయాత్రకు, రెండవరోజు బహిరంగ సభకు పెద్ద ఎత్తున పాల్గొన్న నియోజకవర్గంలోని ప్రజలు, తెలుగుదేశంపార్టీ నేతలు ,కార్యకర్తలు , పార్టీ అనుబంధ విభాగాల నేతలు, గొట్టిపాటి కుటుంబ అభిమానులు, ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

లోకేష్‌కు అర్జీ ఇస్తున్న రైతులు

లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

ప్రజల మన్ననలు పొందిన 'అన్నా'

ఎమ్మెల్యే అన్నా రాంబాబు

ప్రజాశక్తి-గిద్దలూరు

రాష్ట్రంలోనే ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తర్వాత అత్యధిక మెజారిటీ 82000 సాధించి.. రికార్డు సృష్టించిన వ్యక్తి గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అని అందరికీ తెలిసిందే.. రాజకీయంలో సంచలనాలు సృష్టించి ప్రజల ఆదరణ, మెప్పు పొందిన వ్యక్తి అన్నా రాంబాబు అని ఆయన అభిమానులు అంటున్నారు. 2014లో ప్రజారాజ్యం పార్టీతో రాజకీయ అడుగులు వేసిన ఆయన.. తాను అనుకున్న పని సాధించేంత వరకు పోరాడేతత్వం ఉన్న వ్యక్తి అని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పిరాయింపు ఎమ్మెల్యేలపై న్యాయపోరాటానికి దిగి, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల దృష్టిలోనే కాక దేశంలోని రాజకీయ నేతల దృష్టిలో పడ్డారని తెలిపారు. నియోజకకవర్గంలో ప్రతి గడప గడపకు పర్యటించి సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తున్నారని చెబుతున్నారు.

ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి..

- 2009-2014 మధ్య కాలంలో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బొల్లుపల్లి-వెలగలపాయ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా మూడు మండలాల్లో 24 వేల ఎకరాలకు సాగు నీరు మరియు తాగు నీరు సాధించటం కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. నియోజకవర్గ ప్రజలందరినీ జాగతపరచడానికి పాదయాత్ర చేసిన ఫలితంగా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి రూ.250 కోట్లతో నాడు శంకుస్థాపన చేశారు.

- అన్నా రాంబాబు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించేందుకు ఆయన అభిమానులు ఏర్పాట్లు చేస్తున్నారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి

- ప్రధాని మోడీ స్పందించకపోవటం దారుణం
- అవిశ్వాసానికి వైసిపి, టిడిపి వ్యతిరేకంగా ఓటు వేయటం దుర్మార్గం
- కలెక్టరేట్ వద్ద సిపిఎం ధర్నా

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అగ్నిగుండంగా మారిన మణిపూర్ రాష్ట్రంలో శాంతి నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా వైసిపి, టిడిపి పార్టీలు ఓటు వేయటాన్ని ఖండిస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో గత 90 రోజులుగా హింస చెలరేగుతున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోడీ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించకపోవటం దుర్మార్గమన్నారు. అనేక భయోత్పాతక సంఘటనలు జరిగాయని, మహిళలను వివస్త్రలను చేసి అత్యాచారం చేసి చంపిన సంఘటనలు ఉన్నాయన్నారు. గిరిజనుల తలలను నరికి గుమ్మాలకు వేలాడదీయటం వారి ఆస్తులను ధ్వంసం చేశారన్నారు. మణిపూర్ ఘటనలపై ఐక్యరాజ్య సమితి, అమెరికా స్పందించినా సంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోడీ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించకపోవటం దారుణమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి మణిపూర్‌లో శాంతి నెలకొల్పేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా మణిపూర్ ఘటనలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విపక్ష పార్టీలు అవిశ్వాసం తీర్మానం పెడితే రాష్ట్రంలోని వైసిపి, తెలుగుదేశం పార్టీలు వ్యతిరేకంగా ఓటు వేయాలని నిర్ణయించటం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు వారి నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్‌కె మాబు, సీనియర్ నాయకులు జాలా అంజయ్య, సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ ఏర్పాటుకు భూమిపూజ

భూమి పూజ చేస్తున్న ఎంపీ మోపిదేవి

ప్రజాశక్తి-నగరం

నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటుతో గ్రామాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉంటుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. నగరం మండలంలోని చిన్నమట్లపూడి గ్రామంలో నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటుకు సోమవారం ఎంపీ మోపిదేవి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.కోటి వ్యయంతో చిన్నమట్లపూడి, పెద్దమట్లపూడి, లుక్కావారిపాలెం గ్రామాలకు 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయటం జరుగుతోందన్నారు. దీనిలో భాగంగా అయా గ్రామాలకు 500 నూతన విద్యుత్ స్తంభాలు, తీగలు ఏర్పాటు చేసి 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు 17 ఏర్పాటు చేయడంతో పాటు ఆయా గ్రామాలకు త్రీఫేజ్ విద్యుత్ సరఫరాను ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ నూతన విద్యుత్ లైన్ ఏర్పాట్లతో గ్రామాల్లో ఎప్పుడు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందని ఎంపీ తెలిపారు. ప్రభుత్వం కోట్ల రూపాయల వ్యయంతో గ్రామాలను అభివద్ధి చేయటంతో పాటు విద్య, వైద్యం, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతుల ఏర్పాటుకు పెద్దపీట వేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ చింతల శ్రీ కష్ణయ్య, విద్యుత్ ఏడి శ్యామ్ సుధాకర్ బాబు, ఏఈ నాగుల్ మీరా, సబ్ ఇంజనీర్ సాయి, గ్రామ సర్పంచ్ గుల్బార్ భేగమ్, ఎంపిటిసి కరీం, ఇస్మాయిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో టూటౌన్ ఎస్ఐ

ఏసీబీకి పట్టుబడ్డ ఎస్ఐ షేక్ మహబూబ్‌బాషా

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

ఒంగోలు టూటౌన్ ఎస్ఐ ఏసీబీ వలకు చిక్కారు. రూ.40 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎస్ఐ షేక్ మహబూబ్‌బాషా ఒంగోలు టూటౌన్ పోలీస్‌స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. మహబూబ్‌బాషా ఓ కేసు విషయంలో బాధితుల వద్ద నుండి రూ.40 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితులు ఏసీబీని ఆశ్రయించారు. వారి సూచనల మేరకు బాధితులు రూ.40 వేలను సోమవారం రాత్రి ఎస్ఐ మహబూబ్‌బాషాకు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎస్ఐను అదుపులోకి తీసుకున్నారు.



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-పిసిపల్లి

పిసిపల్లి మండలం నుంచి బదిలీ, ఉద్యో గోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులను సోమవారం సన్మానించారు. మండలంలో మొత్తం 35 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. వారందరినీ సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఒ-2 ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని చేయడం వల్ల పాఠశాలలు అభివృద్ధి చెందాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు మరియు పాఠశాలల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులంతా కలిసికట్టుగా పని చేసి అభివృద్ధి సాధించారన్నారు. వారి సేవలకు గుర్తింపు శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా బదిలీపై వెళ్లిన ఎంఇఒ దాస్‌ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-ఒ సంజీవ్, ఎంఇఒ-2 ఆర్.శ్రీనివాసులు, యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎ.పోతులూరయ్య, పిసిపల్లి మండల అధ్యక్షుడు ఎస్.ఏసుబాబు, నాయకులు ఎస్‌కెపిఎం.గౌస్, బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి-పొదిలి

పొదిలికి చెందిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ పుట్టిన రోజు సందర్భంగా నగర పంచాయతీ పరిధిలోని టైలర్స్ కాలనీ మరియు ఎస్‌వికెపి డిగ్రీ కాలేజీ వద్ద ఉన్న చర్చిలకు మంగళవారం బహూకరించారు. తొలుత కుంచేపల్లి, స్థానిక పండు చికెన్ సెంటర్‌లో అభిమానుల మధ్య ఘనంగా అనిల్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-పొదిలి

ఓటర్ల జాబితా పట్ల ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని వైసిపి మండల అధ్యక్షుడు దుర్గంపూడి శ్రీనివాస్ రెడ్డి, నగర అధ్యక్షురాలు ఎస్ కెనూర్జహాన్ బేగం తెలిపారు. స్థానిక వైసిపి కార్యలయంలో ఏజెంట్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ బూత్ వద్ద ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. దొంగ ఓట్లు ఇతర అవకతవకలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ గొలమారి చెన్నారెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

విధులు బహిష్కరణ

ప్రజాశక్తి-పొదిలి

విజయవాడలో న్యాయవాది రాయసం ఆదిశేషు విఠల్ హత్యను నిరసిస్తూ మూడు రోజుల పాటు కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు పొదిలి బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రమణ కిషోర్, షేక్ షబ్బీర్ తెలిపారు. మృతుడు ఆదిశేషు విఠల్ తన రెండు ఎకరాల పొలాన్ని ఆక్రమించారని తోటకూర కమల్ బాబు అనే వ్యక్తిపై అద్దంకి కోర్టులో సివిల్ కేసు ఫైల్ చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కేసును రాజీ చేసుకుందామని ఈనెల 27న వాయిదాకు రావాలని ఆదిశేషు విఠల్‌ను నమ్మించినట్లు తెలిపారు. దీంతో వాయిదాకు వచ్చిన ఆదిశేషు విఠల్‌ను అద్దంకి మండలం బొమ్మనంపాడు గ్రామం వద్దకు తీసుకుకెళ్లి యూకలిప్టస్ తోటలో హత్య చేసి అక్కడే పూడ్చిపెట్టినట్లు తెలిపారు. న్యాయవాది హత్యను నిరసనగా జూలై 31 నుంచి ఆగస్టు 2 వరకూ కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల కేంద్రమైన నాగులుప్పలపాడులో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామాంజనేయులు , డాక్టర్ రాణి ఆధ్వర్యంలో కంటికి సంబంధించిన వ్యాధులను పరీక్షలు నిర్వహించారు. ,బీపీ ,షుగర్ పరీక్షలు 200 మందికి నిర్వహించారు. గుండె, కిడ్నీ పేషంట్లకు తగు జాగ్రత్తలు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యశిబిర నిర్వాహకుడు రఫీ, హాస్పిటల్స్ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ టెండర్లతో అంచనాలు పెంచేందుకు నిధులుంటాయా..?

- దోమల బెడద నుంచి కాపాడేందుకు. ఫాగింగ్ నిర్వాహణకు నిధులు లేవా..?
- ట్రాఫిక్‌పై దృష్టి సారించాలి
- తాగునీటి అవసరాలపై శ్రద్ధచూపాలి
- కౌన్సిల్ సమావేశలో సభ్యులు

సమావేశానికి హాజరైన అధికారులు, కౌన్సిలర్లు

మాట్లాడుతున్న చైర్మన్ చిర్లంచెర్ల

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సాదాసీదాగా జరిగింది. సమస్యలపై పెద్దగా చర్చ లేకుండానే ముగిసింది. స్థానిక పొట్టి శ్రీరాములు మున్సిపల్ కౌన్సిల్ హాలులో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు.

మున్సిపల్ కార్యాలయానికి వచ్చే రహదారి ఆక్రమణలతో మూసుకుపోయిందని, దానితో పాటు రహదారులకు ఇరువైపులా తోపుడు బండ్ల, చిరు వ్యాపారులతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని టిడిపికి చెందిన 35వ వార్డు కౌన్సిలర్ యేర్వ వెంకటనారాయణరెడ్డి తెలిపారు. ఇటీవల వర్షాలు కురవడంతో దోమల బెడద అదనంగా ఉందని కౌన్సిలర్ వెంకటనారాయణరెడ్డి తెలిపారు. ఫాగింగ్ నెలలో ఒకసారి కాకుండా నెలలో రెండు సార్లు ఫాగింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఫాగింగ్ రెండుసార్లు చేసేంత బడ్జెట్ లేదన్నారు. దీనిపై కౌన్సిలర్ వెంకటనారాయణరెడ్డి తీవ్రంగా స్పందించారు. సింగిల్ టెండర్లతో అంచనాలు పెంచుకుని లబ్ధి పొందేందుకు నిధులుంటాయి... ప్రజలను దోమల బారి నుంచి8 కాపాడేందుకు అవసరమైన ఫాగింగ్ చేసేందుకు మాత్రం నిధుల్లేవంటారేంటని ప్రశ్నించారు. టిడిపికి చెందిన 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య మాట్లాడుతూ గత సమావేశంలో బోరు పైప్‌లు అడిగాం... ఇంకా ఇవ్వలేన్నారు. నీటి అవసరాలపై శ్రద్ధ పెట్టాలన్నారు. కనీసం 20 పైపులకు తగ్గకుండా ఇవ్వాలన్నారు. 5వ వార్డు కౌన్సిలర్ మంగమూరి శ్రీనివాసులు మాట్లాడుతూ గత సమావేశంలో చెప్పినప్పటికీ నేటికీ ఎస్‌సి హిందూ శ్మశాన వాటికలో కంప తొలగించలేదని, ప్రహారీగోడ నిర్మాణం ఊసెత్తలేదన్నారు. 16వ వార్డు కౌన్సిలర్ దారివేముల హర్షిత, 21వ వార్డు కౌన్సిలర్ షేక్ భాను తమ వార్డుల్లో డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలని కోరారు. త్వరలోనే డస్ట్‌బిన్లు వస్తున్నాయని చైర్మన్ చిర్లంచెర్ల చెప్పారు. 2వ వార్డు కౌన్సిల్ పిన్నిక ఆదిలక్ష్మి మాట్లాడుతూ తమ వార్డులోని శ్మశాన వాటిక సమస్య గురించి పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపల్ కౌన్సిల్ చీఫ్‌విప్, 7వ వార్డు కౌన్సిలర్ కొత్త వీరవెంకటకృష్ణ సీటు మార్పు విషయంలో అసహనానికి గురయ్యాడు. ప్రోటోకాల్ ప్రకారం విప్ సీటు ముందు వరసలో ఉండాల్సి ఉండగా... వెనకకు మార్చడం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ ఈ విషయంపై అధికారులను మందలించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్.అంజమ్మ శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, పఠాన్ అమీరుల్లాఖాన్, సయ్యద్ ఆబిదా మయూర్ ఖాశిం, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ బిఎస్.గిరికుమార్, డిఇ షేక్ సుభానీ, మేనేజర్ సిహెచ్.శ్రీనివాసన్, టిపిఎస్ కె.శ్రీనివాస్, ఎఇ పి.ఆదినారాయణ, ఆర్ఒ బి.రంగారావు పాల్గొన్నారు.

సేవా పుస్కారాలు అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

పురస్కారం అందుకుంటున్న మాధవరావు

వివిధ రంగాలలో ఉత్తమ సేవ లందించిన చీవ ుకుర్తికి చెందిన మద్దాలిశి మాధవ రావుకు ఎల్డర్స్ క్లబ్ ఇంట ర్నేషనల్ పౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో సేవా పురస్కారం అందజేశారు. సికింద్రాబాదులో నిర్వ హించిన కార్యక్రమంలో హైకోర్టు జడ్జీ జస్టిస్ డాక్టర్ చంద్రయ్య, హ్యూమన్‌రైట్స్ కమీషన్ గౌరవ చైర్మన్ జస్టిస్ జైస్వాల్ చేతుల మీదుగా మాధవరావు సేవా పురస్కారం, ప్రశంసా పత్రం అందు కున్నారు. అదేవిధంగా చీమకుర్తికి చెందిన సామాజిక కార్యకర్త షేక్ ఖాదర్‌వలి అందించిన సేవలకు గుర్తింపుగా హోప్ పౌండేషన్ సంస్థ లైఫ్‌టైమ్ అఛీవ్‌మెంట్ పురస్కారం అందజేసింది. సంస్థ అధ్యక్షులు డాక్టర్ అహమ్మద్ షేక్ చేతుల మీదుగా ఖాదర్ వలి పురస్కారం అందుకున్నారు.

రోడ్డు మార్జిన్‌ను దున్నేశారు..!

ప్రజాశక్తి-కొనకనమిట్ల

రోడ్డు యార్జిన్‌ను దన్నిన దృశ్యం

మండల పరిధిలోని ఆర్ అండ్‌బి రహదారుల రోడ్డు మార్జిన్లు ఆక్రమణకు గురవుతున్న అధి కారులు చోద్యం చూస్తున్నారు. కొందరు రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లను విచక్షణ రహితంగా నరికివేసి రోడ్లను సైతం ఆక్రమించి సాగు చేస్తున్నారు. మార్కాపురం - పొదిలి, కనిగిరి- దొనకొండ రహదారుల అంచులను దున్ని ప్రతి ఏడాది పంటలను సాగు చేస్తున్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. 565 జాతీయ రహదారిలో దుకాణాలు ఏర్పాటు చేసుకున్న ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రోడ్డు మార్జిన్ ఆక్రమణకు గురికావడంతో వాహనాల రాకపోకల సమయంలో ఇబ్బందిగా మారుతోంది. మండల పరిధిలోని పెదారికట్ల, చిన్నారికట్ల, సిద్దవరం, కొనకనమిట్ల, ఎదురురాళ్లపాడు గ్రామాల పరిధిలోని రోడ్డు మార్జిన్లు ఆక్రమణలకు గురయ్యాయి. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు స్పందించి ఆర్అండ్‌బి రహదారుల రోడ్డు మార్జిన్ ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు, ప్రజలు కోరుతున్నారు.

రహదారి వెంబడి చెట్లు నరికివేత

ప్రజాశక్తి-పిసిపల్లి

రహదారి వెంబడి వెంట నరికివేసిన చెట్ల దృశ్యం

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈనెల 28న పిసిపల్లి ఎంపిడిఒ కె.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల వద్ద మొక్కలు నాటారు. కొందరు రహదారుల వెంబడి చెట్లను నరుకుతున్నారు. గతంలో పెద్దపెద్ద చింతచెట్లు, వేప చెట్లు, మర్రి చెట్లు ఉండేవి. అటవీశాఖ వారు తెల్లతుమ్మ, చింత, టేకు లాంటి చెట్లను నరికి రవాణా చేస్తే కేసులు పెట్టేవారు. దీంతో ప్రస్తుతం కర్ర వ్యాపారులు వేప, దిరిశన లాంటి చెట్లను నరుకుతున్నారు. గతంలో మనుషులు చెట్లను నరికేవారు. ప్రస్తుతం గొడ్డలితో పని లేకుండా ఎలక్ట్రికల్ మిషన్‌లతో నిమిషాల్లో పెద్దపెద్ద వృక్షాలను కూల్చేస్తున్నారు. వాల్టా చట్టం మండలంలో అమలు కావడం లేదు. గతంలో పొగాకు బ్యారెన్ల సీజన్‌లో మాత్రమే చెట్లను నరికేవారు. ప్రస్తుతం అలాంటిదేమి లేకుండా సుమారుగా 20 మంది కర్ర వ్యాపారం చేస్తూ చెట్లను నరుకుతున్నారు. రకరకాల పేరుతో వీటిని నరుకుతున్నారు. వేప, నేరేడు, తుమ్మచెట్లను నరికి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. పెదఒరిమడుగు నుంచి వెంగళాయపల్లి వరకూ రోడ్డుకు ఇరువైపుల ఉన్న వేప, నేరేడు చెట్లను నరికేశారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి వేపగుంపల్లి వెళ్ళే దారిలో బత్తాయి తోటల వద్ద వేపచెట్లు, వివిధ రకరకాల చెట్లు ఉండేవి. అవి వేసవిలో ప్రజలు, వాహన చోదకులకు నీడనిచ్చేవి. ఇటీవల ఆ చెట్లను కూడా నరికి వేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి వెంబడి చెట్లను నరికి వేయకుండా చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు.

నిధులు విడుదల చేయాలని

'వెలిగొండ' నిర్వాసితుల ధర్నా

ధర్నా నిర్వహిస్తున్న నిర్వాసితులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

శ్రీపూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో సర్వ కోల్పోయిన నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద రూ.12వేల కోట్ల నిధులను విడుదల చేసి వారిని ఆదుకోవాలని కోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాసితుల సంఘం కన్వీనర్ గాలి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ ముంపు గ్రామాలకు చెందిన నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీని రాష్ట్ర ప్రభుత్వం రెండు పర్యాయాలు నిధులు ఇచ్చినట్లు తెలిపారు. అయితే నిర్వాసితుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయకుండా అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప ప్రాజెక్టు క్రింద ముంపు గురైన 11 గ్రామాలకు చెందిన ప్రజల తల రాతలు మారటం లేదని వాపోయారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు 2019 ఆగష్టు నుంచి అక్టోబర్ 2023 వరకూ ఆర్అండ్ఆర్ ప్యాకేజీ జాబితాలో చేర్చాలన్నారు. నిర్వాసితుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలను కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. తమ తాత ముత్తాల కాలం నుంచి ఉన్న కన్నతల్లి లాంటి గ్రామలు, వ్యవసాయ భూముల, పాడిపరిశ్రమతో పాటు జీవాల పెంపకాన్ని వదిలి వెళ్లేందుకు అంగీకరించిన ప్రజలకు పాలకులు మొండి చేయి చూపిస్తున్నారని మండిపడ్డారు. మండల పరిధిలోని గొట్టిపడియ, అక్కచెరువు తాండ, పెద్దారవీడు మండల పరిధిలోని కలనూతల, గుండంచెర్ల, చింతలముడిపి, కాటంరాజు తాండ, సుంకేసుల, అర్ధవీడు మండలంలోని సాయిరాంనగర్, రామలింగేశ్వరపురం, లక్ష్మీపురం, కష్ణానగర్ ముంపు గ్రామాలైనందున ప్రస్తుతం వారు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో ఏ ఒక్క అభివద్ధి కార్యక్రమమూ చేపట్టకపోయిన అక్కడి ప్రజలు మిన్నకుండి కాలం వెల్లదీస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించటంలో మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. ఉపాధి హామీ పనుల కోసం వారు ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. నిర్వాసిత గ్రామాల ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి పునరావాసం కల్పించాలన్నారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ నిధులను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నిర్వాసితుల ధర్నాకు సిపిఎం నాయకులు డి.సోమయ్య, జవ్వాజీ రాజు, పి.రూబెన్, డికెఎం రఫీ. మద్దుతు తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ సేతు మాధవన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాసిత గ్రామాలకు చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించండి : కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశ 77వ స్వాతంత్ర్య దిన వేడుకలను జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అధికారులను ఆదేశించాడు. ఈ ఏర్పాట్లపై పోమవారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో అన్ని శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. ఆయా శాఖల వారీగా తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షం కురిసినా వేడుకలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఏర్పాట్లపై దష్టి పెట్టాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రెండు వారాల సమయం ఉండటంతో ఇప్పటి నుంచే ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహణకు దష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపేలా శకటాలు, ప్రత్యేక ప్రదర్శన శిబిరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్య అతిథులకు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లకు ఆహ్వానాలు పంపించాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులను కూడా ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు. ప్రాంగణంలో పారిశుధ్యం, హాజరైన వారికి అల్పాహారం, తాగునీటి సదుపాయ, అత్యవసర వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. ఏర్పాట్లలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జెసి కె.శ్రీనివాసులు, ఏఎస్‌పి నాగేశ్వరావు, డి.ఆర్ఓ శ్రీలత, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

గడప గడపకూలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-పొదిలి

పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నట్లు తెలిపారు. పొదిలి నగర పంచాయతీ పరిధిలోని మాదాలవారిపాలెం ఎస్‌సి కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. అదే విధంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, పశువులకు నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఎమ్మెల్యే ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సాగర్ నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకట రెడ్డి, సీనియర్ నాయకులు గోలమారి చెన్నారెడ్డి, వైసిపి మండల, నగర పంచాయతీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌కె. నూర్జహాన్ బేగం, నగర పంచాయతీ బీసీ, ఎస్‌సిసెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాసులు, మల్లాపురం చిన్న నరసింహాలు, కొనకనమిట్ల మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణ రెడ్డి, రేగడపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర రెడ్డి, ఓబులక్కపల్లి సర్పంచి ఆవుల వెంకట సుబ్బారెడ్డి వివిధ శాఖల అధికారులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు చించివేత

గుర్తుతెలియని వ్యక్తులు చించిన ఫ్లెక్సీలు

ప్రజాశక్తి- కొమరోలు

గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పుట్టిన రోజు సందర్భంగా మండల పరిధిలోని తాటిచెర్ల మోటు వద్ద అలసందలపల్లె వెళ్లే రహదారిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు మూడు ఫ్లెక్సీలను చించి వేశారు. వైసిపిలోని గ్రూపుల పోరు కారణంగా ఫ్లెక్సీలు చించివేసినట్లు భావిస్తున్నారు. ఫ్లెక్సీల రగడ ఎటువైపు దారి తీస్తుందోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి అమూల్య

ఉత్సాహంగా ఎడ్ల పోటీలు

ప్రజాశక్తి- కొమరోలు

మండల పరిధిలోని బాదినేనిపల్లి గ్రామంలో మొహరం పండుగను పురస్కరించుకొని సోమవారం ఎడ్లకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎంపిపి కామూరి అమూల్య ప్రారంభించారు. పోటీలు ఉత్సాహంగా సాగాయి. తొలుత ఎంపిపి పీర్ల చావిడిని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వైసిపి నాయకుడు, మనోజ్ చారిటబుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి సహ కారంతో అన్నదానం నిర్వహించారు.

బియ్యం ధరలకు రెక్కలు

- మూడు నెలల్లో బస్తాపై రూ.350 పెరుగుదల
- దిగుబడి తగ్గడమే కారణమంటున్న వ్యాపారులు
- పేదలకు తప్పని తిప్పలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఇంట్లోనూ రెండు కుండలు వండాల్సిందే. పెద్దల కోసం రేషన్ బియ్యం, పిల్లల కోసం సోనామసూరి బియ్యం. సోనామసూరి బియ్యమే అందరూ తినాలంటే వచ్చే అరకొర జీతాలతో అయ్యే పరిస్థితి లేదు. నిన్న మొన్నటి వరకూ 26 కేజీల బియ్యం బస్తా రూ. 1200 ఉండేది. ప్రస్తుతం రూ.1500 చేరుకుంది. కర్నూలు సోనామసూరి 30 కిలోల బస్తా రూ.1,750 పలుకుతుంది. దిగుబడి తగ్గడం వల్లనే ధరలు పెరిగాయని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.

బియ్యం ధరలకు రెక్కలు..

బియ్యం ధరలు ఆకాశన్నంటుతున్నాయి. ఈ ఏడాది మార్చిలో 25 కేజీల బియ్యం బస్తా రూ.1,200 ఉంది. ఏప్రిల్‌లో 1,450కి చేరింది. సన్నరకం బియ్యం కిలో రూ. 60 పలుకుతున్నాయి. మూడు నెలల కాలంలో బియ్యం బస్తాపై 350 రూపాయలు మేర పెరిగింది. కర్నూల్ సోనామసూరి బియ్యం వంద కిలోలు రూ. 6,800 పలుకుతున్నాయి. వ్యాపారులు, మిల్లర్లు పెద్ద ఎత్తున్న ధాన్యాన్ని నిల్వచేసి కతిమ కొరత సష్టించి ధర పెంచేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. బిపిటి 76 కిలోల ధాన్యం బస్తా ఏప్రిల్‌లో రూ 2,350 నుంచి రూ. 2,500 పలికింది. ఇపుడు రూ. 2850 నుంచి రూ. మూడు వేల పలుకుతుంది.

కేంద్రం నిర్ణయంతో ధరలు పెరుగుదల మార్కెట్లో బియ్యం విక్రయిస్తున్న కంపెనీలు పన్నుల ఉపశమనం పొందడానికి 26 కిలోలు, 30 కిలోలు బస్తాలను అందుబాటులోకి తెచ్చాయి. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం 25 కేజీల వరకు బ్రాండ్లతో అమ్ముతున్న బియ్యానికి పన్ను వసూలు చేస్తున్నారు. 26 కిలోలు దాటితే పన్ను ఉండదు. దీనిని దష్టిలో ఉంచుకొన్ని వ్యాపారులు 26 కేజీల బస్తాలను విక్రయిస్తున్నారు. 26 కిలోల సన్న బియ్యం బస్తా ఏప్రిల్ లో రూ.1400 ఉంది. డీమార్టులో రూ.1750 పలుకుతోంది. గత ఏడాది వర్షాలు లేకపోవడం వల్ల ధాన్యం దెబ్బతిందని, నిల్వలు లేవని వ్యాపారులు చెబుతున్నారు. గత పదేళ్లలో లేనంతగా రికార్డు స్థాయి ధరలు పెరిగాయి. ప్రతి కుటుంబంపై సగటున నెలకు 26 కిల్లోలు బియ్యం బస్తా కొనుగోలు చేయాల్సి రావడంతో నెలకు రూ. 200 నుంచి రూ. 400 మేర అదనపు భారం పడుతోంది. సన్నరకాల బియ్యంకు ఉన్న డిమాండ్‌తో మిగత వాటిపై కూడా ధరలు పెరిగాయి. కొత్తగా వచ్చిన స్ట్రీమ్ బియ్యం కూడా కిలో రూ. 45 నుంచి రూ. 48 పలుకుతున్నాయి.

క్విస్ టైటాన్స్ రోటర్యాక్టు క్లబ్ మెంబర్స్

ఆయాలను ప్రోత్సహించే కార్యక్రమం

ప్రజాశక్తి-మద్దిపాడు

క్విస్ టైటాన్స్ రోటర్యాక్టు క్లబ్ ఆధ్వర్యంలో మద్దిపాడులో గల నాగార్జున స్కూల్లో ఆయాలను ప్రోత్సహించే కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ ప్రెసిడెంట్ ముప్పరాజు మేఘన మాట్లాడుతూ వివిధ స్కూల్లో ఆయాలుగా పని చేసే వారిలో నూతన ఉత్తేజాన్ని నింపేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. అందులో భాగంగానే నాగార్జున స్కూల్లో ఈ కార్యక్రమం చేశామని తెలిపారు.అడిగిన వెంటనే బ్రాంచ్ ప్రిన్సిపల్ సుబ్బారావు పర్మిషన్ ఇచ్చారన్నారు. పాఠశాలలో పని చేస్తున్న ఆయాల సేవలకు గాను విద్యార్థులందరితో చప్పట్లు కొట్టించి వారిని అభినందించారు. విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునేందుకు సోపులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ టి.అఖిల్, సిహెచ్ నందిని, షేక్ రూహిన్, షేక్ ముస్కాన్, ఎం.జాహ్నవి, ఎన్.మనీషా, పి.అజయ్, మనోజ్, వంశీకృష్ణ, అజిత్ పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ అభ్యర్థుల ఎంపిక

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రకాశం జిల్లా షూటింగ్ బాల్ ఆధ్వర్యంలో జూనియర్ బాల, బాలికలకు షూటింగ్ బాల్ అభ్యర్థుల ఎంపిక మండలంలోని జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహిస్తారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ తుల్లిబిల్లి అశోక్‌బాబు సోమవారం తెలిపారు. ఎంపిక కోసం వచ్చే అభ్యర్థులు 01-04-2004 తర్వాత పుట్టిన వారై ఉండాలన్నారు. ఆధార్ కార్డుతో పాటు జనన ధ్రువీకరణ పత్రం తమ వెంట తీసుకుని రావాలని చెప్పారు. షూటింగ్ బాల్ అభ్యర్థుల ఎంపిక ఆగస్టు 5వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తారని, పాఠశాలకు వచ్చే అభ్యర్థులు పీడీ అశోక్‌ను సంప్రదించాలని షూటింగ్ బాల్ ఎంపిక కమిటీ కార్యదర్శి కె వెంకటేష్ సూచించారు. ఇతర వివరాలకు 89195 91417 నెంబర్‌ను సంప్రదించాలని వెంకటేష్ పేర్కొన్నారు.

30 పోలీసు యాక్టు అమలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎస్ఐ జి.కోటయ్య

మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలోని యర్రగొండపాలెం మండలంలో ఈ నెల 31వ తేదీ వరకు 30 పోలీస్ యాక్టు అమలులో ఉన్నట్లు యర్రగొండపాలెం ఎస్సై జి.కోటయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 30 పోలీసు యాక్టు అమలులో ఉన్నందున ఏదైనా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించేవారు తప్పుసరిగా మార్కాపురం డిఎస్పి కార్యాలయంలో అనుమతి తీసుకొని మాత్రమే నిర్వహించుకోవాలని తెలిపారు. 30 పోలీస్ యాక్ట్ నియమ నిబంధనలు పాటించకుండా ఏదైనా సభలు, సమావేశాలు ర్యాలీలు నిర్వహించినట్లయితే సంబంధిత నిర్వాహకులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

అమ్మకానికి వచ్చిన పొగాకు బేళ్లు 1254

ప్రజాశక్తి-కొండపి;

కొండపి పొగాకు వేలం కేంద్రంలో సోమవారం అమ్మకానికి వచ్చిన పొగాకు బేళ్లు 1254 ఉన్నాయని వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు. వేలం కేంద్రానికి అయ్యపురాజుపాలెం, సరసరాజుపాలెం, పెద్దకండ్లగుంట గ్రామాల రైతులు 1254 బేళ్లను అమ్మకానికి ఉంచారు. వాటిలో 1172 బేళ్ల కొనుగోలు చేయగా 82 బేళు వివిధ కారణాల చేత ఇంటికి తిరుగుముఖం పట్టాయన్నారు. గరిష్ఠ ధర కిలో రూ.271, కనిష్ట ధర రూ.150, సరాసరి ధర రూ.255.52 పలికిందన్నారు.

హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

హమాలీలు ముఠా కార్మికులకు సమగ్ర చట్టం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశలవారీ పోరాటంలో కార్మికులందరు పాల్గొనాలని సిఐటియు జిల్లా నాయకులు కాలం సుబ్బారావు తెలిపారు. మండల పరిధిలోని ఉప్పుగుండూరులో కార్మికులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రైవేట్ గోడౌన్లు ఎఫ్‌సిఐ, సెంట్రల్ వేర్ హౌస్ ,స్టేట్ వేర్‌హౌస్ సివిల్ సప్లయిస్, రైస్ ఆయిల్ దనియాలు మిల్లులు తదితర సంస్థల్లో 6 లక్షల మంది కార్మికులు పని చేస్తున్నట్లు తెలిపారు. వారికి పని భద్రత లేదన్నారు. కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ లాంటి పథకాలు అమలు కావడం లేదన్నారు. ప్రమాదం జరిగి అంగవైకల్యం పొందినా, ప్రాణాలు కోల్పోయిన పట్టించుకొనే నాధుడే లేరని తెలిపారు. అధిక బరువు, కొన్ని సంస్థల్లో 13 గంటలు, మరికొన్ని సంస్థల్లో ఏకధాటిగా 24 గంటలు పనిచేయడంతో కార్మికులు అనేక రకాల కీళ్ల వ్యాధి భారీన పడుతున్నారన్నారు. 1964లో జనీవాలో నిర్వహించిన అంతర్జాతీయ కార్మిక సంస్థ సమావేశంలో 55 కిలోలకు మించిన బరువులను మోయించరాదని తీర్మానించినట్లు, ఆ తీర్మానాన్ని 2011 వరకూ మనదేశంలో పాలకవర్గం పట్టించు కోలేదన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన పోరాటం ఫలితంగా 2011 మార్చి 13 నుంచి జనీవా తీర్మాణాన్ని అమలు చేయడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కార్మికుల శ్రమ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కోట్లాది రూపాయల ఆదాయం సమ కూరుతుందన్నారు. అందులో నుంచి ఒక్కరూపాయి కూడ కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయడం లేదన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా సమగ్ర చట్టం తేవాలని కోరుతూ జులై 10 నుంచి సదస్సులు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో రాయభారాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంతకాలు సేకరించి ఆగస్టు15న గాంధీ విగ్రహాలకు మెమోరాండాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు 17న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు దశల వారీ పోరాటాల్లో హమాలీలు, ముఠా కార్మికులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జి. బసవ పున్నయ్య , రమేష్, టి. శ్రీకాంత్, కార్మికులు పాల్గొన్నారు.

ముఠా కార్మికులతో సిఐటియు జిల్లా నాయకులు సుబ్బారావు

ఇసుక అక్రమ రవాణాపై చర్యలేవీ..?

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

నియోజకవర్గంలో ఇసుక కుంభకోణం జరిగి కోట్ల రూపాయలకు అక్రమాలకు పాల్పడినా వారిపై చర్యలు తీసుకోకపోవడంలో గల ఆంతర్యమేమిటని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పేర్కొన్నారు. సోమవారం పెద్దదోర్నాల పట్టణంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో రోజురోజుకు అక్రమాలు పెరిగి పోతున్నాయన్నారు. కటకానుపల్లిలో మహిళల చేత డ్యాన్సులు వేయించడం ఎంత వరకు సబబన్నారు. అనంతరం కొర్రపోలు గ్రామంలో నల్లగుంట్ల మాజీ సర్పంచ్ కొండయ్య మృతి చెందిన నేపధ్యంలో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏరువ మల్లిఖార్జునరెడ్డి, మాబు, భట్టు సుధాకర్‌రెడ్డి, నాగేంద్రబాబు, బాషా, విష్ణువర్ధన్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గూడూరి ఎరిక్షన్ బాబు

పాత శింగరాయకొండ కొలుపుల్లో సందడి

పూజల్లో పాల్గొన్న టిడిపి నాయకులు, వైసిపి నాయకులు

ప్రజాశక్తి-సింగరాయకొండ

సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ గ్రామంలో సోమవారం కొట్టే వారి కొలుపులలో తెలుగుదేశం, వైసీపీ నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట టిడిపి నాయకులు చీమకుర్తి కృష్ణ మించల బ్రహ్మయ్య, గాలి హరిబాబు, మందలపు గాంధీచౌదరి, ఇమ్మడిశెట్టి రామారావు, షేక్ సంధానీ, భాష, షేక్.యస్దాని, చిగురుపాటి శేషగిరి, ఉప సర్పంచ్ నక్క బ్రహ్మేశ్వరరావు, కనిగిరి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొండేపి నియోజకవర్గ ఇన్‌చార్జీ వరికూటి అశోక్‌బాబు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వీరి వెంట వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, యన్నాబత్తిన వెంకటేశ్వరరావు, డాక్టర్ యన్నాబత్తిన కార్తీక్, గాలి బుజ్జి, షేక్.రియాజ్, తాండ్ర రామ్మూర్తి తదితరులు ఈ పూజల్లో పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం

వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న అశోక్‌బాబు

ప్రజాశక్తి-మద్దిపాడు

ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి ఒక్క పేదవారికి నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందించడమే ముఖ్యమంత్రి లక్ష్యమని ఏపీ ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యాదల అశోక్‌బాబు అన్నారు. మండలంలోని పెద్దకొత్తపల్లి పంచాయతీ నరసాయపాలెంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా డాక్టర్ యాదల అశోక్‌బాబు దీర్ఘ కాలిక వ్యాధితో బాధపడుతున్న వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. హైస్కూల్‌లోని విద్యార్థుల రక్తహీనత గతంలో ఎలా ఉంది, ఇప్పుడు ఎలా ఉందని ఏఎన్ఎం ద్వారా టెస్ట్ చేయించి రక్తహీనత తక్కువగా ఉన్న పిల్లలకు అవగాహన కల్పించారు. ఎఎన్ఎంలు ఎప్పటికప్పుడు పిల్లల పట్ల శ్రద్ధ వహించి విద్యార్థులు నిత్యం ఆరోగ్యంగా ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వం అందించే ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ఇంటి వద్దకే 14 రకాల టెస్టులు, 105 రకాల మందులను ఇంటి వద్దకే చేరుస్తారని ఆయన తెలియజేశారు. 104 వాహనం ద్వారా ప్రజలకు వైద్య అందించే క్రమంలో వాహనంలో అన్ని విధాలుగా పరికరాలు ఉండేలా చూసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్

కౌన్సిల్ సమావేశంలో 19 అంశాలు ఆమోదం

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశంలో ఎజెండాలో పొందుపరిచిన 19 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశానికి మున్సిపల్ ఛైర్మన్ కట్టా మంగ అధ్యక్షత వహించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్‌లు ప్రశాంత్ కుమార్, విశ్వనాథ్ గుప్త సమావేశంలో ఎజెండాలోని అంశాలను ప్రస్తావించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విజయసారథి, ఛైర్మన్ ప్రశాంత్ కుమార్, విశ్వనాథ్ గుప్త, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ 2.18 లక్షలు

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి వారి ఆలయానికి ఆదివారం రూ.2.18లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి నర్రా నారాయణరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి దర్శనం టికెట్లు అమ్మకం ద్వారా రూ.71,980, స్వామివారి లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.30,150, స్వామివారి ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నధాన పథకం నిర్వహణకు దాతలు ఇచ్చిన విరాళాలు రూ.91,038, ఆలయం వద్ద నిర్మిస్తున్న మహాప్రాకారం నిర్మాణానికి దాతలు ఇచ్చిన విరాళాలు రూ.25,116 వచ్చినట్లు చెప్పారు. ఇందులో శాశ్వత అన్నధాన పథకానికి హైదరాబాదుకు చెందిన అట్లూరి నారాయణరావు, సౌజన్య దంపతులు రూ.50,116 విరాళం ఇచ్చినట్లు చెప్పారు. మహాప్రాకార నిర్మాణానికి పొదిలి పట్టణానికి చెందిన పూలుకూరి నాగేశ్వరాచారి, శివకుమారి దంపతులు రూ.25,116, విరాళం ఇచ్చినట్లు చెప్పారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : జెఎసి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఉద్యోగులు, కార్మికులు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదు. ఈ నేపథ్యంలో విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం యర్రగొండపాలెంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, లేదా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అనేక మార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. తమ సమస్యలను పరిష్కరించేంత వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. విద్యుత్ రంగ ఉద్యోగుల

జాతీయ నాయకులకు వినతి పత్రాలు ఇస్తున్న దృశ్యం

సమస్యలను యాజమాన్యంతో పాటు ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం చేస్తోందన్నారు. విద్యుత్ శాఖలో 85 వేల మంది అవసరం కాగా, కేవలం 50 వేలు మంది ఉద్యోగులతో పని చేయించుకుంటున్నారు. దీంతో పని భారం పెరిగిందన్నారు. ఉద్యోగులకు కొత్త పీఆర్‌సిలోనైనా న్యాయం చేయాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్‌ను మార్కెట్ సరుకుగా మార్చే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయత్నాలను అడ్డుకోవాలని పిలుపుచ్చారు. స్మార్ట్ మీటర్లను ప్రవేశపెడితే విద్యుత్ రంగంలో మీటర్ రీడింగ్, బిల్లింగ్ చేసే ఉద్యోగులు ఉండరన్నారు. స్మార్ట్ మీటర్ల ద్వారా ఆదానీ, అంబానీలకు రూ.2.6 లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఇస్తోందన్నారు. 700కు లభించే విద్యుత్ మీటర్ల స్థానంలో ఏడెమిది వేలు ఖర్చు చేసి స్మార్ట్ మీటర్లు ఎందుకు పెట్టుకోవాలని ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండలంలోని విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

రాజేష్ కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న దృశ్యం

వైద్యానికి రూ.70వేలు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-తుర్లపాడు

నరసరావుపేట హాస్పిటల్‌లో గత పది రోజులుగా పాము కాటు గురై మృత్యువుతో పోరాడుతున్న ఉప్పు రాజేష్‌కు ఆర్థిక సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచి పెద్దమస్తాన్ ఆధ్వర్యంలో రూ.70 వేలు దాతల నుండి, గ్రామస్థుల నుండి సేకరించి రాజేష్ కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సహాయం యువకుడి వైద్యానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా సర్పంచికి, గ్రామస్తులకు అందరికి కుటుంబ సభ్యులందరి తరపున ధన్యవాదాలు తెలిపారు.

పిహెచ్‌సిలో 15 మందికి కుని ఆపరేషన్లు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల కేంద్రం కొనకనమిట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం 15 మందికి కూని ఆపరేషన్లు నిర్వహించినట్లు వైద్యాధికారులు ఎస్పీ బాలయ్య, కె.సురేఖలు సోమవారం తెలిపారు. ఈ కేంద్రంలో ఆపరేషన్లకు కొనకనమిట్ల మండలంతో పాటు పొదిలి, మర్రిపూడి దొనకొండ, హెచ్.ఎం.పాడు మండలాల నుంచి వచ్చారన్నారు. వీరికి వైద్య సిబ్బంది అన్ని విధాలుగా సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మందులు అందజేస్తున్న దృశ్యం

పాలుట్లలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల పాలుట్ల, నారుతడికల గిరిజన గూడేల్లో గంజివారిపల్లి ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందజేశారు. గర్భిణీలు, చిన్నారులకు వ్యాక్సిన్‌లు వేశారు. రక్తహీనతతో బాధ పడుతున్న రోగులకు ఐరన్ టానిక్‌లు, ప్రొటీన్ పౌడర్లు పంపిణీ చేశారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని చెప్పారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వేసుకోవాలని సూచించారు. అనంతరం శిబిరంలో పాల్గొన్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎస్ఎం బాషా, సుజాత, జ్యోతిరాణి, జానారెడ్డి, శ్రీనివాసరావు, నలగాటి వెంకట్రామయ్య నాయుడు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల పరిశీలన

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని వాగుమడుగు పంచాయతీ బోడపాడు గ్రామంలో సోమవారం ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని తహశీల్దార్ బిఆర్ఎల్‌వి.ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 సంవత్సరాలు నిండిన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్లలో తప్పులు ఉంటే సవరించుకోవాలన్నారు. మరణించిన వారి ఓట్లను తొలగిస్తారన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో వాలంటీర్లు ఎందుకు పాల్గొంటున్నారని తహశీల్దార్‌ను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొనడం వల్ల కొన్ని ఓట్లను తొలగించే అవకాశం ఉందని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో తహశీల్దారు ప్రసాద్ మాట్లాడుతూ అలాంటివి జరగకుండా అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో బోడవాడ పంచాయతీ

ప్రజాశక్తి-పామూరు

మండలంలోని బోడవాడ పంచాయతీ సమస్యల వలయంలో చిక్కుకుంది. రాష్ట్రం నుండి పంచాయతీ వరకు అధికారంలో ఉన్న అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. పామూరు మండలంలోని చివర ఉన్న పంచాయతీ బోడవాడ. గ్రామంలోకి వెళ్లాలంటే ముందు వాగు దాటుకు పోవాలి. వర్షం పడి నీరు పారుతుంటే రాకపోకలు నిలిచిపోతాయి. అత్యవసర సమయమైన ఇబ్బందులు పడకతప్పదని గ్రామస్తులు తెలిపారు. సంవత్సరం నుండి వీధి దీపాలు వెలుగక గ్రామంతా అంధకారంలో ఉందని ఆ గ్రామ ప్రజాప్రతినిధి తెలిపారు. సోమవారం పంచాయతీ సచివాలయానికి స్వీపర్లు తాళాలు వేశారు. 18 నెలల నుండి జీతాలు ఇవ్వకపోవడంతో తాళాలు వేశామని వారంలో ఇస్తామని హామీ ఇవ్వగా తాళాలు తీసినట్లు గ్రామంలో చర్చలు జరుగుతున్నాయి. పంచాయతీకి నిధులు లేకపోవడంతో రోడ్లు, సైడుకాలువలు అభివృద్ధి

సచివాలయానికి తాళం వేసిన దృశ్యం

చేయలేకపోతున్నామని సర్పంచ్ కుమారుడు గోపాల్ తెలిపారు. గ్రామంలో రాజకీయ వర్గాలు రోజురోజుకూ వేడెక్కుతున్న విషయం తెలిసిందే. వైసిపిలో 2 వర్గాల మధ్య వార్ కొనసాగుతుంది. ఇప్పటికైనా గ్రామానికి నిధులు కేటాయించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నారు.

కమిషనర్ 'స్పందన'కు 16 అర్జీలు

స్పందనలో వినతి పత్రాలు తీసుకుంటున్న కమీషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

స్పందన కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలపై ప్రజలు మొత్తం 16 ఫిర్యాదులు చేశారు. అందులో పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి 4, పారిశుధ్య విభాగానికి సంబంధించి 3, రెవిన్యూ విభాగానికి సంబంధించి 5, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 4 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులను ఆయా విభాగాలకు కమిషనర్ బదలాయించారు. వీటిని నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ నిర్వహించిన స్పందన వీక్షణ సమావేశంలో కమిషనర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజల సమస్యలు తెలుసుకొని, పరిష్కరించేందుకు నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భూమి పూజ చేస్తున్న ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు

వైద్యశాలలో అభివృద్ధి పనులకు భూమిపూజ

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని బండ్లమూడి ప్రభుత్వ ఆసుపత్రిలో రు16లక్షలతో అభివృద్ధి పనులకు ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు భూమిపూజ చేశారు. సోమవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాల కల్పనకు, ఆసుపత్రి అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి యన్నం విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ యన్నం శేషిరెడ్డి, సర్పంచ్ వెంకటలక్ష్మి, కృష్ణమూర్తి, జి వెంకారెడ్డి, గోపిరెడ్డి, పద్మావతి, ప్రసాద, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో కోతుల బెడద

పర్చూరు : స్థానిక కోర్టు ఆవరణలో కోతుల బెడద తీవ్రంగా ఉంది. కోర్టు ప్రధాన ద్వారం వద్ద నుంచి కోర్టు హాలు వరకు ఎక్కడ నిలబడ్డా కోతులు ఒంటిపై వస్త్రాలను సైతం లాగేస్తున్నా యి. కోతుల గుంపు కోర్టు ఆవరణలో తిరుగుతూ గోల చేస్తుంటాయి. కోర్టుకు హాజరయ్యే కక్షిదారులు, న్యాయవాదులపై దూకుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. కోర్టు ఆవరణలో నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాల కవర్లు, సీట్ కవర్లను చించివేస్తున్నాయి. చేతిలో ఎలాంటి వస్తువులు ఉన్నా లాగేస్తున్నాయి. పంచాయతీ అధికారులు జోక్యం చేసుకొని కోతులను పట్టి దూర ప్రాంతాలకు తరలించాలని న్యాయవాదులు, కక్షిదారులు, ప్రజలు కోరుతున్నారు.

పందుల నుంచి పంటలను రక్షించండి

-కట్టావారిపాలెం గ్రామస్తులు వినతి

వినతి పత్రం అందజేస్తున్న కట్టావారిపాలెం గ్రామస్థులు

ప్రజాశక్తి-కొండపి

పందుల నుంచి పంటలను రక్షించాలని మండలంలోని కట్టావారిపాలెం గ్రామానికి చెందిన రైతులు సోమవారం నాడు కొండపి-1 సచివాలయంలోని పంచాయతీ కార్యదర్శి బిళ్ల అంకయ్యకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ చెరువు క్రింద ఉన్న పొలాల్లో బోర్లు వేసుకొని ఆ బోర్ల క్రింద వరినార్లు, పశువుల మేత వేసుకోవడం చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో గత కొన్ని సంవత్సరాల నుంచి పందులు పొలాలల్లోకి వచ్చి వరినార్లను, పశువుల మేతను గుల్ల చేస్తున్నాయని విన్నవించుకున్నారు. పందుల యజమానుల దగ్గరకు వెళ్లి ఎన్ని సార్లు విన్నవించినా ఆ పందులు మాయి కావంటే మాయి కావంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పందుల నుంచి పంటలను కాపాడాలని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి బిళ్ల అంకయ్య మాట్లాడుతూ వెంటనే పందుల యజమానులను పిలిపించి వారికి తెలియచెబుతామని, ఆ పందులు వారివి కావంటే వెంటనే దండోరా వేయిస్తామన్నారు. అప్పటికీ స్పందించకపోతే తగిన చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు చెప్పారు.

జన్మదిన శుభాకాంక్షలు
గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న "ఎమ్మెల్యే శ్రీ అన్నా వెంకట రాంబాబు గారికి" హార్దిక జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
లక్ష్మీ విఘ్నేశ్వర ఐ.టి.ఐ
యడవల్లి రోడ్, గిద్దలూరు
విజ్ఞాన్ భారతి ఐ.టి.ఐ
ఒంగోలు మెయిన్‌రోడ్ ప్రక్కన, గిద్దలూరు
గర్రె లక్ష్మీనారాయణ
డైరెక్టర్

జన్మదిన శుభాకాంక్షలు
అభివృద్ధికి, దాతృత్వానికి దయాగుణుడైన శాసనసభ్యులు శ్రీ అన్నా రాంబాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు
HAPPY Birthday
బాదం రఘువీరకుమార్
కాంట్రాక్టర్, గిద్దలూరు

జన్మదిన శుభాకాంక్షలు
అపరభగీరథుడు,
పేద ప్రజల ఆపద్బాంధవుడు
మా గిద్దలూరు శాసన సభ్యులు
శ్రీ అన్నా వెంకటరాంబాబు గారికి
జన్మదిన శుభాకాంక్షలు.
HAPPY BIRTHDAY
చెన్నబోయిన రామకిష్టయాదవ్,
వైసిపి నాయకులు
ఆదిమూర్తిపల్లె గ్రామం, గిద్దలూరు మండలం.

జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
వెంగయ్య చౌదరి
వైసిపి సీనియర్ నాయకులు
సారే వెంకట్ నాయుడు
జిల్లా కన్వీనర్
శ్రీ అన్నా వెంకటరాంబాబు
శాసనసభ్యులు, గిద్దలూరు
పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి
అందరికి వెన్నుదన్నుగా నిలుస్తున్న
జననాయకుడు
శ్రీ అన్నా రాంబాబు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
లకుమారపు జనార్దన్ నాయుడు
వైసీపీ నాయకులు ,రాజుపాలెం

జన్మదిన శుభాకాంక్షలు
విద్యదాత కృషివలుడు జనరంజక నాయకుడు అయినా ఎమ్మెల్యే శ్రీ అన్నా రాంబాబు గారు ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని కోరుకుంటూ
Happy Birthday
చేరెడ్డి రామ భూపాల్‌రెడ్డి
చైర్మన్ & కరస్పాండెంట్
గౌతమ్ విద్యాసంస్థలు, కంభం

జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
శ్రీ అన్నా వెంకటరాంబాబు
శాసనసభ్యులు, గిద్దలూరు
అభివృద్ధి ప్రదాత అందరి బంధువు
నీతి నిజాయితీకి మారుపేరైన ఎమ్మెల్యే
శ్రీ అన్న రాంబాబు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
మందరోస్ సులోచన
ప్రిన్సిపాల్ ,కెజిబివి.రాజుపాలెం, కొమరోలు మండలం.

జన్మదిన శుభాకాంక్షలు
గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న "ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు గారికి" హార్దిక జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
శివపురం
సురేంద్ర కుమార్
మాజీ సర్పంచ్, గిద్దలూరు.

జన్మదిన శుభాకాంక్షలు
గిద్దలూరు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గిద్దలూరు శాసన సభ్యులు శ్రీ అన్నా వెంకట రాంబాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ కొప్పుల నరసింహులు గారు,
వైసీపీ నాయకులు,ఎగ్గన్నపల్లి, గిద్దలూరు.

జన్మదిన శుభాకాంక్షలు
అభివృద్ధికి, దాతృత్వానికి దయాగుణుడైన శాసనసభ్యులు శ్రీ అన్నా వెంకట రాంబాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు
వై. రామకృష్ణయ్య
కమీషనరు
ప్రజారోగ్య విభాగం - ఇంజనీర్ విభాగం
రెవిన్యూ విభాగం - పట్టణ ప్రణాళిక విభాగం
గిద్దలూరు నగర పంచాయితీ - ప్రకాశం జిల్లా